21 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 85 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## పంటకు బీమా ఉంటేనే రైతులకు ధీమా

- పరామర్శలు కాదు రైతులకు భరోసా కల్పించాలి
- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 20:**
రైతులు సాగు చేసే పంటలకు బీమా ఉంటేనే రైతులు ధీమాగా వ్యవసాయం చేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇలాంటి విపత్కర సమయాల్లో పాలకుల పరామర్శ కాకుండా మానవతా దృకృథంతో రైతులకు భరోసా కల్పించాలని ఆయన

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు.






**హైదరాబాద్,ఆగస్ట్20( వెలుతురు):**
హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమిగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న

## మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం

- వివిధ నిర్మాణ దశల్లో 2 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**
పేదలకు ఇళ్ల నిర్మించడంలో గత పదేళ్ల కాలంలో ఆనాటి పాలకులు మాటలకే పరిమితమైతే, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు



## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

- 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్ట్20( వెలుతురు):**
రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**హైదరాబాద్, ఆగష్టు20(వెలుతురు):**
పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు,

## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

**హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్,



## ఎఐ ద్వారా రెండుగంటల్లోనే దర్శనం



- శ్రీవాణి దర్శన వేళలు మారుస్తున్నాం
- విఐపి దర్శనాలను 8నుంచి 8-30కి ముగిస్తాం
- అన్యమతస్థులు ఉంటే విఆర్ఎస్ ద్వారా పంపిస్తాం
- టిటిడిపై భూమన పనికట్టుకుని దుష్ప్రచారం
- టూరిజం పేరుతో రోజా టిక్కెట్లు అమ్ముకున్నారు
- మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

## ఢిల్లీలో అనూహ్య ఘటన

- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి



**న్యూఢిల్లీ,ఆగస్ట్20( వెలుతురు):**
ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి



## గిన్నిస్రికార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర

**అమరావతి,ఆగస్ట్20( వెలుతురు):**
ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర' కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటు-ంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే దిశగా కృషి చేస్తామని చంద్రబాబు, లోకేశ్, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

# సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

- జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు
- రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్
- రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు






**అమరావతి,ఆగస్ట్20( వెలుతురు):**
రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలిసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని

## పంటకు బీమా ఉంటేనే రైతులకు ధీమా

వెల్లడించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గత మూడు, నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను విస్తృతంగా పరిశీలించిన ఆయన అనంతరం బుధవారం మీడియాతో మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 10,000 ఇస్తే ఎలాంటి లాభం లేదని మిగతా విత్తనాలను సబ్సిడీలో అందించాలని సూచించారు. అదేవిధంగా కోతకు గురైన భూములను చదును చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ను అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పై భారం పడకుండా ఉండేదని, రైతులకు సైతం ఇలాంటి ఇబ్బందులు తప్పేవని అన్నారు. ఇప్పటికే రైతులు 70 నుండి 80 శాతం వరకు పెట్టుబడులు పెట్టారని, సర్వం కోల్పోయిన రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో శాశ్వత పరిష్కారానికై చర్యలు చేపట్టాలని అన్నారు ఈ మీడియా సమావేశంలో బిజెపి నాయకులు బ్రహ్మానంద్ . జోగు రవి లాలా మున్నా ఆకుల ప్రవీణ్ దినేష్ మాటోలియా. సంతోష్ రాకేష్. దయాకర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

**న్యూఢిల్లీ,ఆగస్టు20( వెలుతురు):**

ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## ఢిల్లీలో అనూహ్య ఘటన

తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## రామంతాపూర్ ఘటనపై హైకోర్టు సీరియస్

**- బాధ్యత లేదన్నట్లుగా తప్పించుకుంటే ఎలా**

**- భారతీ ఎయిర్‌టెల్ పిటిషన్‌పై విచారణ**

**హైదరాబాద్,ఆగస్టు20( వెలుతురు):**

రామంతపూర్ గోఖలే నగర్ మృతుల కేసులో హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులేనని వ్యాఖ్యానించింది. ఎయిర్టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేష్ భీమపాక విచారణ చేపట్టారు. కేబుళ్ల పునరుద్ధరణ సమస్య కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ప్రాణాలకు బాధ్యులెవరని జస్టిస్ నగేష్ భీమపాక ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీహెచ్‌ఎంసీ, సర్వీస్ ప్రొవైడర్లు ఎవరికి వారు చేతులు దులిపేసుకుంటే ఎలా? ఈ దుర్ఘటనకు అందరూ బాధ్యులే. మనుషులంటే కాస్త దయ చూపాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపు అంశంపై భారతి ఎయిర్టెల్ తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైరు తగిలి ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో భారతీ ఎయిర్-టె-ల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటు-న్నందుకు డబ్బు చెల్లిస్తున్నామని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎలాంటి నోటీ-సులు ఇవ్వకుండా కేబుళ్లు కట్ చేస్తున్నారని.. ఇంటర్‌నెట్ అంతరాయంతో పలుచోట్ల సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ప్రజల ప్రాణాలే పోతుంటే ఇంటర్‌నెట్ సేవలు ఎందుకని టీ-జీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది అన్నారు. స్తంభానికి పరిమితికి మించి కేబుళ్లు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల తొలగింపుపై టీ-జీఎస్పీడీసీఎల్, జీహెచ్‌ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. అప్పటివరకు కేబుళ్లు తొలగించవద్దని ఆదేశించింది.

## మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాం

పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్ ను, ఆధునీకరించిన కార్యాలయ ఛాంబర్లను బుధవారం నాడు మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పేదవాడి ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు అవుతున్నదన్నారు. గతంలో హౌసింగ్ కార్పొరేషన్ ను దాదాపు మూసి వేసే స్థాయికి తీసుకెళ్లితే, ప్రజా ప్రభుత్వం దానికి పునర్జీవం కల్పిస్తున్నదని అన్నారు. అందుకనే ఆ కార్పొరేషన్ లో పనిచేసే సిబ్బందికి కూడా మంచి వసతులను కల్పిస్తూ ఇంకా పటిష్టం చేస్తామన్నారు. కార్పొరేషన్ సిబ్బంది ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి లక్ష్యసాధనకు తోడ్పాటును అందించాలని కోరారు. గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు వస్తాయన్న భరోసా



కల్పించగలిగామని, ఇది చేతల ప్రభుత్వమని, ఇప్పటికే గ్రామాల్లో కొనసాగుతున్న పనులే నిదర్శనమని అన్నారు. ప్రతికూల ఆర్థిక పరిస్థితులున్నప్పటికీ ప్రతి సోమవారం లబ్ధిదారులకు చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ



వి.పి గౌతం ప్రసంగిస్తూ కార్పొరేషన్ ను పూర్తి స్థాయిలో పునరుద్దరించే చర్యల్లో భాగంగా, జిల్లాల్లో ఎఇ ల నియామకంతో పాటు, అవసరమైన మేరకు ఇతర విభాగాల అధికారుల సేవలను వినియోగించుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని మంత్రిగారు అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం తోపాటు హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి..

రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్టాన్రికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం..

విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కెటీఆర్ కోరారు.

## ఎఐ ద్వారా రెండుగంటల్లోనే దర్శనం

**తిరుపతి,ఆగస్టు20( వెలుతురు):**

ఏఐ ద్వారా భక్తులకు రెండు గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు- తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు -టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా? అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఒంటిమిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు- కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళ్లు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ- టెండర్ల ద్వారా హోటళ్లు కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ- ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం.బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించామని నాయుడు తెలిపారు. టిటిడి పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తు న్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. తీర ప్రాంతాల్లో మతమార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మించాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. టిటిడి అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు ఉన్నాయి. ఆలయాల విషయమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతామని అన్నారు.

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటర్‌ప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ- ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్‌వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు- చేసినట్లు- ఆ సంస్థ వెల్లడించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడిదారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

వెలుతురు

## 'భాషాసేతు' చాలెంజ్‌తో భారతీయ భాషల్లో ఏఐ ఆధారిత కచ్చితమైన అనువాదానికి ఊతం

- తొలుత 12 భాషల్లో త్వరలో సంస్కృతం, డోగ్రీ సహా మరో 10 భాషలకు విస్తరణ
- బహుభాషా భారత్ కోసం దేశీయ ఏఐ/ఎంఎల్ ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

**పిఐబీ ఢిల్లీ వెలుతురు 20 ఆగస్టు 2025:**

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివిధ భారతీయ భాషల్లోని అంశాలను అనువదించడం 'భాషా సేతు' చాలెంజ్ లక్ష్యం. కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్‌ను ఉపయోగించి భారతీయ భాషల కోసం కచ్చితమైన అనువాద మార్గాలను అభివృద్ధి చేసే అంకుర సంస్థలకు ప్రోత్సాహాన్ని అందించడం దీని లక్ష్యం. ఈ చాలెంజ్ ద్వారా 12 భాషల్లో ప్రతిపాదిత సాంకేతికతను అభివృద్ధి చేయనున్నారు: అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, హిందీ, ఒరియా, పంజాబీ, తెలుగు, తమిళం, ఉర్దూ. విస్తరణకు అనుకూలంగా, మాడ్యులర్ విధానంలో దీనిని అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో మరో 10 భాషలను అదనంగా చేర్చే అవకాశం ఉంది: కాశ్మీరీ, కొంకణి, మణిపురి, నేపాలీ, సంస్కృతం, సింధీ, బోడో, సంతాలి, మైథిలి, డోగ్రి. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ఈ రోజు లోక్‌సభలో ఈ సమాచారాన్ని అందించారు.

## త్వరలో అంగన్‌వాడీల్లో అల్పాహారం - సీతక్క

**హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):**

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ చిన్నారులకు త్వరలో అల్పాహారం పథకం ప్రారంభించనున్నట్లు- తెలంగాణ మహిళ, శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్‌లోని 139 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా



అమలు చేశామని.. దీంతో 30 శాతం హాజరు పెరిగిందని చెప్పారు. ప్రతి చిన్నారికీ ఉదయం 100మి.లీ పాలు సరఫరా చేసే ఆలోచన ఉన్నట్లు- తెలిపారు. అంగన్వాడీల్లోని వసతులపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చిన్నారులకు వారంలో కనీసం ఒక రోజు ఎగ్ బిర్యానీ, వెజిటబుల్ బిర్యానీ వడ్డించాలన్నారు. అంగన్వాడీ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి. ఇందిరమ్మ ఇళ్ల తరహాలో ఉచితంగా ఇసుక సరఫరా చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి అంగన్వాడీ భవనాలకు అనుమతులు మంజూరు చేస్తే ఇప్పటివరకు కేవలం 625 ప్రాంతాల్లోనే స్థలాలు గుర్తించారు. ఒక్కో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.12లక్షలు మంజూరు చేశాం. నిర్మాణాలు పూర్తయిన 22 భవనాలను స్థానిక ఎమ్మెల్యేలతో ప్రారంభోత్సవం చేయించాలి. అంగన్వాడీ టీ-చర్లు, హెల్పర్లకు యూనిఫాం చీరల పంపిణీ ప్రారంభించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# త్వరలో 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

- తొలగిన కోర్టు స్టే- దరఖాస్తులకు త్వరలో మోక్షం
- దశల వారీగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవనాల నిర్మాణం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి










**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

రాష్ట్రంలో అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవనాల పరిధిలోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా బుధవారం నాడు గచ్చిబౌలిలోని తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు. రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల , ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. వీటిలో 2లక్షల దరఖాస్తులు పరిష్కారం కాగా సుమారు 4లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రాష్ట్ర హైకోర్టు నిన్ననే ఈ సాదాబైనామాలపై ఉన్నస్టేను తొలగించినందున నిజమైన, అర్హత కలిగిన దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామని , గత ప్రభుత్వ తప్పులను గమనించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా ప్రగతి సాధనలో చేసుకున్న ఈ భవనం అత్యాధునిక కార్పొరేట్ స్థాయిలో ఉండబోతోందని, సుమారు మూడు ఎకరాలలోని దాదాపు 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో , 300 కార్ల పార్కింగ్ సౌకర్యం తదితరాలతో నిర్మితమవబోతోందని చెప్పారు. ఫైవ్ స్టార్ సౌకర్యాలు సుమారు 8-9 నెలల్లో ఈ భవనాన్ని నిర్మిస్తామని నిర్మాణసంస్థ చెబుతోందని, అయితే 6-7 నెలల్లోగా పూర్తి చేయాలని మంత్రిగారు సభా ముఖంగా కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా ఈ భవనం ప్రారంభిస్తామని చెబుతూ దశల వారీగా మిగిలిన 10 ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవనాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్ని సౌకర్యాలతో ఇటువంటి భవనాల నిర్మాణం చేపడతామని తెలిపారు.

### గచ్చిబౌలి లోని తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవనంలో ప్రత్యేకతలు

| | | |
|---|---|---|
| బిల్డింగ్ నిర్మాణ వ్యయం | : | 30 కోట్లు |
| మొత్తం స్థలం | : | 3 ఎకరాలు |
| భవన వివరాలు | : | 3 ఫ్లోర్‌లు |
| ఒక్కో ఫ్లోర్ | : | 16,000 చదరపు అడుగులు (Sq.ft) |
| మొత్తం | : | 48,000 చదరపు అడుగులు (Sq.ft) |
| డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్ | : | 250 రోజుకు |
| ఆదాయం | : | రూ.2,800 కోట్ల ఏడాదికి |
| అధికారులు | : | 06 ఎస్.ఆర్.వో లు & 01 డి.ఆర్.వో 01 డి.ఐ.జి. |

సాగుతున్నామని, ఈమేరకు ఒక్కొక్కటిగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని ,దానిలో భాగంగానే ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాల శంకుస్థాపన అని వివరించారు. ప్రస్తుతం జిహెచ్ఎంసీ, ఓఆర్ ఆర్ పరిధిలోగల 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల రూపేణా సుమారు 62-63 శాతం ఆదాయం లభిస్తోందని, వీటిని 11 ఇంటిగ్రేటెడ్ భవనాల పరిధిలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈరోజు శంకుస్థాపన

**ఈ భవనంలో ప్రత్యేకతలు:**

వెయిటింగ్ హాల్, టోకెన్ సిస్టమ్, వివాహ రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ఆడదపడుచులకోసం ప్రత్యేక హాలు, అలాగే ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రష్ సెంటర్, వృద్దుల కోసం ర్యాంప్ సౌకర్యం, వీల్ చైర్ సదుపాయం, లిఫ్ట్ పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా 300 కార్లకు పార్కింగ్ సదుపాయం గ్రీన్ బిల్డింగ్ సోలార్ సిస్టమ్ కేఫ్

# ఐజేయూ సెక్రటరీ జనరల్ గా సోమ సుందర్

### యూనియన్ ఆవిర్భావం తర్వాత ఏపీకి దక్కిన అరుదైన అవకాశం

### అధ్యక్షులుగా బల్వీందర్ సింగ్ ఎన్నిక

**బీహార్ వెలుతురు ఆగస్టు 20:**

*ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) ఆవిర్భావం తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్ కు అరుదైన అవకాశం దక్కింది. తొలిసారి రాష్ట్రానికి చెందిన డి.సోమసుందర్ సెక్రటరీ జనరల్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 11వ తేదీన బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో ఈ పదవికి సోమసుందర్ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అధ్యక్ష పదవికి ప్రస్తుత సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ రెండు పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యాయి. వీరి నామినేషన్లను దేశంలోని 17 రాష్ట్రాల యూనియన్ శాఖలు బలపరిచాయి. సోమవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రధాన అధికారి మహేష్ సిన్హా ప్రకటించారు. వీరిద్దరూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విద్యార్థి ఉద్యమాల్లో కీలకంగా పనిచేసిన నేతలు కావడం విశేషం.*

**సోమ సుందర్ నేపథ్యమిది**

కామ్రేడ్ డి. సోమ సుందర్ 1957 జూన్ 21న ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు మండలంలోని రావులపర్రు అనే మారుమూల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి దివంగత విరాట రాజు స్వాతంత్ర్య సమరయోధుడు. మూడుసార్లు జైలు శిక్ష అనుభవించారు. ఆయన తల్లి దివంగత శ్రీమతి సుబ్బాయమ్మ కూడా 1948లో మహిళా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. సోమ సుందర్ తన కళాశాల రోజుల నుంచి చురుకైన విద్యార్థి నాయకుడు. 1972లో ఆయన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) లో చేరి పశ్చిమ గోదావరి జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శిగా, తరువాత యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1980లో ఆయన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1976 ఏప్రిల్లో పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం పట్టణంలో విశాలాంధ్ర తెలుగు వార్తా దినపత్రికలో కరస్పాండెంట్గా చేరారు. దాదాపు మూడు దశాబ్దాలపాటు అదే పత్రికలో సేవలందించారు. తాడేపల్లిగూడెంలో



పనిచేస్తున్నప్పటికీ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన అనేక కీలకమైన కార్యక్రమాలను కవర్ చేయడానికి ఆయనను పంపేవారు. 2005లో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రచురించే తెలుగు మాసపత్రిక "జనబలం'కు వర్కింగ్ ఎడిటర్గా నియమితులయ్యారు. గత రెండు దశాబ్దాలుగా ఆయన అదే పదవిలో కొనసాగుతున్నారు. 2005 నుంచి ఆయన "జాతీయ స్ఫూర్తి" అనే పక్ష పత్రిక మరియు "దారి దీపం" అనే మాసపత్రికతో సంపాదక బోర్డు సభ్యుడిగా కూడా ఉన్నారు. 1987లో ఏపీయూడబ్ల్యూజే పశ్చిమ గోదావరి జిల్లా యూనిట్ కార్యదర్శిగా సోమ సుందర్ ఎన్నికయ్యారు. 2002లో యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తరువాత 2005లో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2007లో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయే వరకు వరుసగా రెండుసార్లు యూనియన్కు సుదీర్ఘకాలంపాటు అధ్యక్షుడిగా సేవలందించారు. మఫీషియల్ జర్నలిస్ట్ల పని పరిస్థితులు మరియు వేజ్ బోర్డు సిఫార్సుల అమలు స్థితికి సంబంధించిన రెండు మెమోరాండమ్ల తయారీలో సోమ సుందర్ కీలక పాత్ర పోషించారు. ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకత్వంతో పాటు జస్టిస్ ఆర్.కే. మానిసాన సింగ్, జస్టిస్ జి.ఆర్. మజిథియా వేజ్ బోర్డుల వేజ్ బోర్డు విచారణలకు ఆయన హాజరయ్యారు.

2009 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్లో పెయిడ్ న్యూస్ వ్యాధిని తొలగించడంలో కూడా ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు.



ఆయన యూనియన్ సహచరులతో కలిసి పెయిడ్ న్యూస్ పై సబ్ కమిటీకి ఆధారాలను సమర్పించారు.వర్కింగ్ జర్నలిస్ట్స్ ట్రేడ్ యూనియన్ ఉద్యమం నుండి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో మే 17-18, 2013 తేదీలలో జరిగిన భారత కార్మిక సదస్సు యొక్క 46వ సెషన్కు హాజరైన ఏకైక యూనియన్ వ్యక్తి కూడా సోమసుందర్ కావడం విశేషం. ఈసందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టం, వేతన బోర్డు సిఫార్సులు మరియు అమలు స్థితికి సంబంధించిన త్రిసభ్య యంత్రాంగం వైఫల్యం అంశాన్ని ఆయన లేవనెత్తారు. 2018లో అమృత్సర్ ప్లీనరీలో ఆయన ఐజేయూ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. చెన్నై ప్లీనరీలో ఆయన ఐజేయూ కార్యదర్శిగా పదోన్నతి పొందారు.

ఒక సెషన్ మినహా అన్ని ప్లీనరీలు మరియు కౌన్సిల్ సమావేశాలకు హాజరైన కొద్దిమంది ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులలో ఆయన ఒకరు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించి అనేక సలహా కమిటీలలో పనిచేశారు. ఆయన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధిగా ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీకి రెండుసార్లు గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ లిటరసీ మిషన్' యొక్క గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా కూడా నియమించింది. ఇక పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో ఆయన పదేళ్లపాటు ఆహార సలహా కమిటీ సభ్యుడిగా పనిచేశారు. గ్రామీణ నీటి సరఫరా పథకంపై సలహా కమిటీ సభ్యుడిగా ఆయన నియమితులయ్యారు. 2000లో పీఎన్డీటీ చట్టం నివారణ అమలుపై పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా కూడా ఆయన నియమితులయ్యారు. గత ఇరవై సంవత్సరాలుగా ముంబైలోని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ యొక్క ఏఎస్ఈఆర్ లో ఆయన చురుకైన భాగస్వామి. 2016 నుండి 2021 వరకు ఆయన తన స్వస్థలంలో ప్రథమ్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ నిర్వహించిన డిజిటల్ అక్షరాస్యత శిక్షణా కార్యక్రమానికి నాయకత్వం వహించారు, దీనిలో దాదాపు మూడు వేల మంది కేంద్ర ప్రభుత్వం నుండి డిజిటల్ నైపుణ్యాలపై సర్టిఫికెట్ పొందారు. సోమ సుందర్ తన దివంగత తల్లిదండ్రుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళుతూ, తన స్వస్థల జిల్లాలో దాదాపు పద్నాలుగు యూనియన్లకు నాయకత్వం వహిస్తున్న ట్రేడ్ యూనియన్ వాది.

**బల్వీందర్ సింగ్ నేపథ్యమిది**

కామ్రేడ్ బల్వీందర్ సింగ్ పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలా జిల్లాలోని గగ్రౌలా గ్రామంలో జన్మించారు. కళాశాల రోజుల నుండి ఆయన విద్యార్థి రాజకీయాల్లో చాలా చురుగ్గా ఉండేవారు. 1977-78 సంవత్సరంలో ఆయన ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్)లో చేరారు. రెండు సంవత్సరాల తరువాత ఆయన పటియాలా జిల్లా విభాగానికి అధ్యక్షుడయ్యారు. 1980-81లో బల్వీందర్ ముల్తానీ మల్ మోడీ కళాశాల విద్యార్థుల మండలి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మరుసటి సంవత్సరం ఆయన పటియాలాలోని పంజాబీ విశ్వవిద్యాలయంలో చేరారు. ఆయన ఎంఏ పంజాబీ, జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ (ఎంజేఎంసీ)లో మాస్టర్ డిగ్రీని పొందారు. 1985లో ఆయన ఏఐఎస్ఎఫ్ పంజాబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ ఆధ్వర్యాన 'ఉద్యోగం లేదా జైలు' ఆందోళనను ప్రారంభించినప్పుడు ఆయనను ఢిల్లీ బోట్ క్లబ్లో అరెస్టు అయి ఐదు రోజుల పాటు తీహార్ జైలు జీవితం గడిపారు. ఆయన 1990లో జలంధర్ జిల్లా కేంద్రంలో నవాన్ జమానా వార్తాపత్రికలో సబ్ ఎడిటర్గా తన పాత్రికేయ జీవితాన్ని ప్రారంభించారు. కొంతకాలం తర్వాత ఆయన పటియాలాలోని రెండు పంజాబీ దినపత్రికలకు స్టాఫ్ కరస్పాండెంట్గా పనిచేశారు. 1993లో ఆయన పంజాబీ ట్రిబ్యూన్లో చేరి 27 సంవత్సరాలు అక్కడ వివిధ హోదాల్లో పనిచేసి మే 2020లో అదే పత్రికలో ప్రిన్సిపల్ కరస్పాండెంట్గా పదవీ విరమణ చేశారు. ఆయన ట్రిబ్యూన్ ఎంప్లాయిస్ యూనియన్లో చాలా చురుకున పాత్ర పోషించారు. ట్రిబ్యూన్ ఎంప్లాయిస్ యూనియన్కు మూడుసార్లు జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. బల్వీందర్ జమ్మూ పంజాబ్ అండ్ చండీగఢ్ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపక సభ్యుడు. ఆయన మే 2022 వరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన రెండుసార్లు వైస్ ప్రెసిడెంట్, రెండుసార్లు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఒకసారి చండీగఢ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన 2018 నుండి 2022 వరకు దేవులపల్లి అమర్, మాజీద్లతో కలిసి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా ఉన్నారు. ఆయన నవంబర్ 2019లో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ అయ్యారు. 2022లో మళ్ళీ సెక్రటరీ జనరల్గా ఎన్నికయ్యారు

# సంపాదకీయం..

# పేదలపక్షపాతి...జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో



వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరించారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

# "వాగ్దానాల వలలో, నిర్లక్ష్య పాలనలో నలిగిన బుడగ జంగాలు"

స్వాతంత్ర్యం వచ్చి ఇప్పుడు డెబ్బై తొమ్మిదేళ్లు పూర్తవుతున్నాయి. ఈ కాలంలో భారతదేశం ఎన్నో రంగాలలో ముందడుగు వేసింది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యరంగం, అంతరిక్ష పరిశోధనల వరకు కూడా దేశం విజేతగా నిలబడింది. కానీ ఈ పురోగతిలో సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వామ్యం అయ్యాయా? అన్న ప్రశ్న వేయగానే జవాబు ఒకటి కాదు. సమాజంలో ఇంకా మూల మూలల్లో చీకటిలోనే బతుకుతున్న ప్రజలు ఉన్నారు. ఆ వర్గాలలో ఒకటి బుడగ జంగాలు. పుట్టుకతోనే పేదరికం, నిరక్షరాస్యత, భూమిలేని జీవనం, కేవలం కళల ఆధారంగా కడుపు నింపుకోవడం - ఇవన్నీ వారి జీవితానికి నిర్వచనాలుగా నిలిచిపోయాయి.బుడగ జంగాల సమాజం ప్రత్యేకతేంటి అంటే, వారు కళలే ఆధారంగా జీవనం సాగించేవారు. యక్షగానాలు, బుర్రకథలు, పగటి వేషాలు, గానం - వాయిద్యాలు, పాటలు చెప్పడం - ఇవన్నీ వారి జీవనోపాధి. ఊరు ఊరునా తిరిగి ఆడిపాడుతూ కడుపు నింపుకునే వారు. ఈ కళల్లో ఒక ప్రత్యేకత, ఒక ఉత్సాహం, ఒక జాతరలా ఉండేది. వారు చెప్పిన కథలు, వేసిన వేషాలు సమాజంలో ఉన్న మంచి - చెడు గురించి ప్రజలకు తెలియజేసేవి. సామాజిక మార్పుకు మార్గం చూపేవి. ఇలా కళతో జీవనం సాగించే వారు భూమి లేక, కూలి చేసే అవకాశం లేక, ఇతర వృత్తులు లేక కేవలం తమ ప్రతిభపై ఆధారపడి జీవించారు.



స్త్రీల పాత్ర ఇక్కడ మరింత ముఖ్యమైనది. "బ్రతుకులో సగభాగమన్నట్లు" అనే మాటకు తగినట్లుగానే బుడగ జంగాల మహిళలు కూడా కుటుంబ పోషణలో ముందుండేవారు. ఊరు ఊరునా తిరిగి చాపలు అమ్మడం, పాటలు పాడడం, చిన్నపిల్లలను జోలెలో వేసుకొని మోసుకెళ్లడం - ఇవన్నీ వారి నిత్యజీవిత భాగమయ్యాయి. ఒక సమాజంలో స్త్రీలు పురుషులతో సమానంగా బతుకుదెరువు కోసం పోరాడిన దృష్టాంతం బుడగ జంగాల వర్గం చూపించింది. కానీ కాలం మారింది. ఆధునిక యుగంలో కొత్త వినోద పద్ధతులు వచ్చాయి. సినిమాలు, టీవీలు, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా - ఇవన్నీ ప్రజల మన్ననలు గెలుచుకున్నాయి. సంప్రదాయ కళలు పక్కకు నెట్టబడ్డాయి. బుడగ జంగాల కళలు ఇక ప్రజల దృష్టిలో లేవు. ఫలితంగా వారు చేసే ప్రదర్శనలకూ విలువ తగ్గింది. ఒకప్పుడు ఊరూ ఊరు తిరిగి కళతో కడుపు నింపుకునే వారు, ఇప్పుడు ఆ కళ పిడికెడన్నం కూడా పెట్టడం లేదు.ఆదివాసి వర్గాల అభివృద్ధికి, గిరిజనుల ప్రగతికి ప్రభుత్వాలు పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ బుడగ జంగాలకు అవి చేరడం లేదు. కాగితాల మీదే ఆ పథకాలు పరిమితమవుతున్నాయి. అధికారులు, మధ్యవర్తులు ఆ నిధులను వేరే దారిలో మళ్లిస్తున్నారు. ఫలితంగా బుడగ జంగాల వాడలో మార్పు రాకుండా పోయింది. నేటికీ వారి పిల్లలు విద్య లేకుండా, ఆకలితో, నిరాశతో, రోడ్లపై బిక్షాటన చేస్తూ కనిపిస్తున్నారు.చదివిన కొద్దిమంది యువకులు ఉన్నా, వారికి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం లేదు. ఇది ఒక పెద్ద అన్యాయం. రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తామని చెబుతున్నా, వాస్తవానికి బుడగ జంగాలపై వివక్ష కొనసాగుతోంది. వారు తమ హక్కులు కోసం పోరాడాల్సి వస్తోంది. కుల ధృవీకరణ పత్రం లేక వృథా అయిన ఎన్నో జీవితాలు ఉన్నాయి. చదువుకుని కూడా ఉద్యోగం రాకపోవడం వాళ్లలో నిరుత్సాహం పెరుగుతోంది.

రాజకీయ నాయకుల వైఖరి కూడా మోసపూరితమే. ప్రతి ఎన్నికల ముందు బుడగ జంగాల వాడలోకి వస్తారు. సమావేశాలు పెడతారు. "మీ సమస్యలు పరిష్కరిస్తాం, మీకు భూములు ఇస్తాం, ఇళ్లు కడతాం, పథకాలు అందిస్తాం" అంటూ హామీలు ఇస్తారు. కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే వారిని మరచిపోతారు. ఐదు సంవత్సరాల తరువాత మళ్లీ వచ్చి అదే హామీలు ఇస్తారు. ఈ మోసం ఎన్నో దశాబ్దాలుగా కొనసాగుతోంది. కాంగ్రెస్, బీజేపీ, కమ్యూనిస్టులు, ప్రాంతీయ పార్టీలు - ఎవరూ మినహాయింపు కాదు. అందరూ బుడగ జంగాలను వాడుకుంటారు, గెలుస్తారు, తరువాత విస్మరిస్తారు. చట్టసభల్లో బుడగ జంగాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. వారి వాణి వినిపించడం లేదు. ఇతర వర్గాల సమస్యలు ముందుకు వస్తాయి, కానీ బుడగ జంగాల సమస్యలు వెనుకబాటులోనే మిగిలిపోతాయి. ఇది ప్రజాస్వామ్యంలో ఒక లోపం. ఒక సమాజాన్ని పూర్తిగా పక్కన పెట్టడం అన్యాయం.

స్త్రీల స్థితి మరింత క్లిష్టంగా ఉంది. భర్తలతో పాటు సంచార జీవనం గడపడం, ఊరు ఊరునా తిరిగి కళలు ప్రదర్శించడం, చాపలు అమ్మడం %-% ఇవన్నీ వారి జీవిత భాగం. చిన్నపిల్లలను కూడా ఆ కష్టాల్లో మోసుకెళ్లడం. అయినా వారికి సమాజంలో గౌరవం లేదు. విద్యా అవకాశాలు లేవు. ఉపాధి అవకాశాలు లేవు. వారి కష్టాలు ఎవరికీకనబడవు. మహానగరాల్లో వలసలు వారి జీవితాన్ని మరింత కష్టతరం చేశాయి. "నగరానికి వెళితే మంచి జీవితం దొరుకుతుంది" అన్న ఆశతో వలస వెళ్తారు. కానీ అక్కడ వారికి దొరికేది మరింత దయనీయ పరిస్థితి. పేదవాడల్లో, మురికిలో, వ్యాధుల్లో గడపడం తప్ప దొరకదు. చిన్నచిన్న పనులు, రోడ్లపై వస్తువులు అమ్మడం, బిక్షాటన - ఇవన్నీ వారి నగర జీవితం. అక్కడ కూడా వారిని సమాజం అంగీకరించడం లేదు.

విద్యే మార్గం. కానీ అది కూడా వారికీ అందడం లేదు. పాఠశాలకు వెళ్లాల్సిన వయసులో పిల్లలు బజార్లలో బిక్షాటన చేస్తున్నారు. ఇది ఒక దేశానికి అవమానం. ఒకవైపు అంతరిక్షానికి రాకెట్లు పంపుతున్నాం, మరోవైపు మన పిల్లలు రోడ్లపై బిక్షాటన చేస్తున్నారు. ఇది అభివృద్ధి కాదు.ప్రభుత్వాల నిర్లక్ష్యం ఇక్కడ బహిర్గతమవుతోంది. గిరిజన అభివృద్ధి నిధులు వేరే దారిలో మళ్లిపోతున్నాయి. అధికారులు, మధ్యవర్తులు తమ కడుపు నింపుకుంటున్నారు. బుడగ జంగాల సమస్యలు మాత్రం అలాగే మిగిలిపోతున్నాయి. సమానత్వం అనే మాటలు పుస్తకాలలో మాత్రమే ఉన్నాయి. వాస్తవానికి మాత్రం బుడగ జంగాలు రెండో స్థాయి పౌరుల్లా మిగిలిపోయారు. జీవన హక్కు, విద్యా హక్కు, ఉపాధి హక్కు - ఇవన్నీ రాజ్యాంగంలో ఉన్నా, అమలులో మాత్రం లేవు.ఈ పరిస్థితిని మార్చడానికి కొన్ని చర్యలు అవసరం. బుడగ జంగాల సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి కుల ధృవీకరణ పత్రాలు వేగంగా ఇవ్వాలి. పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు, హాస్టళ్ళు ఏర్పాటు చేయాలి. సాంప్రదాయ కళలకు ప్రోత్సాహం ఇచ్చి వాటిని ఆధునిక రూపంలో మార్చాలి. స్త్రీలకు ఉపాధి పథకాలు అమలు చేయాలి. చట్టసభల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించాలి. వలసలను ఆపడానికి స్థానిక స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఇలా కాకపోతే మరో డెబ్బై తొమ్మిదేళ్లు గడిచినా బుడగ జంగాల జీవితంలో మార్పు రాదు. వారు మళ్లీ మోసపోతూనే ఉంటారు. సమాజంలో వెలుగు చూడలేరు.స్వతంత్రం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కాదు. సమాజంలోని ప్రతి వర్గానికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన స్వతంత్రం. కానీ బుడగ జంగాలకు స్వతంత్రం ఇంకా ఒక అవాస్తవ స్వప్నమే. వారు ఆశతో ఎదురు చూస్తూనే ఉన్నారు. ఎప్పుడో ఒకరోజు ప్రభుత్వం, రాజకీయ నాయకులు, మేధావులు కలసి వారికి న్యాయం చేస్తారని. ఆ రోజు ఎప్పుడొస్తుందో తెలియదు.ఒక దేశం పురోగతి అంటే రహదారులు, భవనాలు, పరిశ్రమలు కాదు. సమాజంలోని అతి వెనుకబడిన వర్గాలు ముందుకు రావడమే నిజమైన పురోగతి. బుడగ జంగాల సమాజం అభివృద్ధి చెందితేనే భారతదేశం నిజమైన అర్థంలో స్వతంత్ర దేశం అవుతుంది.



మన్నారం నాగరాజు

## ఢిల్లీ సిఎంపై దాడి కేసు

- రాజ్‌కోట్‌కుచెందిన వ్యక్తిగా గుర్తింపు



**న్యూఢిల్లీ,ఆగస్ట్20( వెలుతురు):** దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జీ భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

## ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

**విజయవాడ,ఆగస్ట్20( వెలుతురు):** కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 4.92 లక్షల క్యూసెక్కులుగా ఉంది. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడుగులు ఉండగా, ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 7.38లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం హెచ్చరించింది. సహాయక కార్యకలాపాలకు రూ.16 కోట్లు- మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కృష్ణా, గోదావరి నదిపరీవాహక లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**
నగరంలో ఈ నెల 21వ తేదీన జరగబోయే శివ నందీశ్ బాబు – శ్రావణిల వివాహ రిసెప్షన్ కు హాజరు కావాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బర్కత్ పురలోని అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నందీష్ బాబు కు సీఎం రేవంత్ రెడ్డి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రావణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కుల,మత బేధాల నిర్మూలన కోసం శ్రీ నారాయణ గురు చేసిన కృషి గొప్పది

**- అణగారిన వర్గాలను చైతన్య పరచడంలో ఆయన పాత్ర వెలగట్టలేనిది**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**
శ్రీ నారాయణ గురు కేరళకు చెందిన ఒక సంఘసంస్కర్త అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.



ఆయన జన్మదినం సందర్భంగా ఆయన చేసిన సేవలు గురించి స్మరించుకున్నారు సమాజంలోని మూఢ విశ్వాసాలను,కుల తత్వాన్ని నిరసిస్తూ కుల మత భేదాల నిర్మూలన కోసం కృషి చేశాడు. కులం కారణంగా కొన్ని వర్గాలకు చెందిన ప్రజలు అన్యాయానికి గురవుతున్నారనీ, వారికి ఆధ్యాత్మిక స్వేచ్ఛ, సామాజిక స్వాతంత్ర్యం ఉండాలని అతను భావించాడు.అణగారిన వర్గాలకు చెందిన వారిని ఉద్ధరించడానికి ఆలయాలు,పాఠశాలలు మొదలైన సంస్థలు నెలకొల్పడానికి పాటు పడ్డాడు.

## నియంత పాలనకు మోదీ కుట్ర..
## - ఇందిరా శోభన్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**



దేశంలో నియంత పాలనను తీసుకొచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఇందిరా శోభన్ మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ.. ప్రజలకు ఏం చేసిందో చెప్పుకోలేక విపక్షాలపై విమర్శలు గుప్పించడం సిగ్గు చేటన్నారు. ముఖ్యమంత్రులు, మంత్రులు, చివరికి ప్రధానమంత్రిని కూడా కేవలం ఆరోపణల ఆధారంగా, కోర్టులో దోషిగా నిరూపణ కాకముందే పదవి నుంచి తొలగించేందుకు కొత్త చట్టాలను తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ కొత్త బిల్లులు "పూర్తిగా విధ్వంసకరమైనవి" ఆమె అన్నారు. ఇలా అయితే పీఎం మోదీ, హోం మంత్రి అమిత్ షా లు కూడా గతంలో జైలు జీవితం అనభవించారని అలా అయితే ఇప్పుడు వారి పదవులు కూడా పోతాయానని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "ఓట్ల దొంగతనం" ఆరోపణలతో ప్రతిపక్షాలు పోరాడుతున్న సమయంలో ఇలాంటి బిల్లులు తేవడంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయని ఇందిరా శోభన్ అభిప్రాయపడ్డారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశామని ప్రశ్నించే హక్కును హరించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆమె అనుమానం వ్యక్తం చేశారు.



హైదరాబాద్ డీఈవో ఆఫీస్ ప్రిమిసెస్లో బోనాల పండుగ జరుపుకోవడం జరిగింది ఈ బోనాలు ఉత్సవానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్. ఈ లక్ష్మణ్ డాక్టర్ శ్రీరామ్ డాక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

## డివిజన్ లో వీధి కుక్కలను పట్టించిన సీనియర్ నాయకులు రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**
బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లో వీధి కుక్కలు ఎక్కువ గా ఉన్నాయని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గాడికి స్థానికులు ఫిర్యాదు చేయగా వాటిని పట్టించినందుకు అధికారులతో మాట్లాడి బండిని తెప్పియడం జరిగింది. స్థానికులు ఇచ్చిన కంప్లైంట్ మేరకు స్ట్రీట్ నెంబర్ వన్ టూ త్రీ ఫోర్ మరి ఇతర ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టించారు ఈ సందర్భంగా వారు వీటిని బట్టి వ్యాక్సిన్ చేసి ఎక్కడైనా దూరమైన ప్రాంతాల్లో పొందాలని అధికారులను కోరారు.

## విద్యుత్ ప్రమాదపు మృతుల కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి

**- వి హెచ్ పి**

**- క్షతగాత్రులకు రూ "25 లక్షలు ఇవ్వాలి**

**- బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**- నిర్లక్ష్యపు అధికారులను సస్పెండ్ చేయాలి**

**- టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూకీ అలీ బాధ్యత రహిత ప్రకటనలు మానుకోవాలి**



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 20:**
విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురై చనిపోయిన యువకుల కుటుంబాలకు 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు. ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రామంతపూర్ లో నిర్వహించిన శోభాయాత్ర లో విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు చనిపోవడం, పదుల సంఖ్యలో క్షతగాత్రులు కావడం.. అదేవిధంగా వినాయక విగ్రహాలను మండపాలకు తీసుకువెళ్లే క్రమంలో విద్యుత్ తగిలి హైదరాబాద్ బాలాపూర్ పరిధిలో మరియు కామారెడ్డి జిల్లా పరిధిలో ముగ్గురు యువకులు చనిపోవడం తీవ్ర బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి హిందూ యువకులు పిట్టల్లా రాలిపోతుండటం విశ్వహిందూ పరిషత్ తట్టుకోలేకపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నాసిరకపు విద్యుత్తు తీగలు అమర్చడం, అదేవిధంగా చేతికి అంది ఎత్తులో ప్రమాదపు గంటికలు మోగించే విధంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయకపోవడం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, కాబట్టి ఒక్కో బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించి, ఆ కుటుంబంలో ఓ యువకుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఆలీ ఫరూకి బాధ్యతారహితంగా మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. జరిగిన ప్రమాదాన్ని చిన్నదిగా చేసే ప్రయత్నం చేయడం హిందూ సమాజాన్ని చులకన చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకపు తీగలు అమర్చి, వేలాడుతున్న తీగలను సరి చేయని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని, హిందువుల పండుగలపై చిన్నచూపు చూపడం ఏమాత్రం సరికాదని తీవ్రస్థాయిలో ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో హిందువుల పండుగలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. ప్రస్తుతం వినాయక నవరాత్రి ఉత్సవాలు, దసరా నవరాత్రి వేడుకలు , దీపావళి , బతుకమ్మ సంబరాలు రానున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

## దక్షిణ భారత దేశంలోనే బీసీ క్రిమిలేయర్ పైన పిహెచ్డి పట్టా అందుకున్న రెండో వ్యక్తి డాక్టర్ జంపాల రాజేష్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**
తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీలో కీలక భూమిక పోషించిన బహుజన విద్యార్థి నాయకుడు, ఓయూ స్టూడెంట్ జేఏసీ ఫౌండర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఫౌండర్ ,ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఎంతో మంది విద్యార్థులకు అన్నా అంటే నేనున్నా అంటూ, సమాజ సేవలో అనునిత్యం పాల్గొంటూ, ఎంతో మంది విద్యార్థులను చదివిస్తూ రాబోయే తరాలకు ఆదర్శవంతంగా నిలుస్తున్నాడు డాక్టర్ జంపాల రాజేష్. ఉస్మానియా యూనివర్సిటీ లా 84వ కన్వెన్షన్ లో తాను తీసుకున్న బీసీ క్రిమిలేయర్ అంశంపై దక్షిణ భారతదేశంలో పీహెచ్డీ తీసుకున్న రెండో వ్యక్తి ఇంకా ఎన్నో ఆదర్శభావాలున్నా రాజేష్ మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ వాదాన్ని మరియు రాష్ట్ర రాజకీయాలను అనునిత్యం తనదైన శైలిలో అధ్యయనం చేస్తున్న PhD పట్టా తీసుకోవడం మాకు ఎంతో సంతోషదాయకం . ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతూ చదువుకై పోరాడుతూ ఎన్నో సామాజిక ఉద్యమాలు నిర్మించి ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో తనకంటూ ఒక పేజీని లిఖించుకున్నారు కులమతాలకు అతీతంగా సెక్యులర్, ప్రజాస్వామ్యవాదిగా ఈ సమాజంలో ఎంతో గొప్ప పేరును సంపాదించుకున్నారు .

యూనివర్సిటీలో ఎంతోమంది స్టూడెంట్ లను విద్యార్థి నాయకులుగా తయారు చేశాడు, మరియు ప్రభుత్వ ఉద్యోగాల కోసం చదివే విద్యార్థులకు ఆసరాగా నిలవడంతోపాటు ఎన్నో కోచింగ్ సెంటర్లో ఫ్రీ గా కోచింగ్ ఇప్పించి వారు ఉద్యోగాల్లో స్థిరపడే విధంగా తీర్చిదిద్దారు ఉస్మానియా యూనివర్సిటీ 84వ కన్వెన్షన్ లో డాక్టర్ జంపాల రాజేష్ కు పిహెచ్డి అందుకున్న సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు మరియు శ్రేయోభిలాషులు మిత్రులు వారిని కలిసి అభినందనలు తెలిపారు

## యాచారంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**- రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పని చేయాలి**

**- మాజీ ఎంపీపి రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు మస్కు నరసింహా**



**యాచారం ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ చేస్తున్న,కాంగ్రెస్ నాయకులు**



**యాచారం వెలుతురు ఆగస్టు 20:**
యాచారం మండలం భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో ముందుగా మండలం కేంద్రంలో రహదారి పైన ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా హాజరు అయిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాచారం మండలం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతిచిన్న వయస్సులో మన దేశానికి ప్రధాని కావడము గర్వకారణమన్నారు ఐటీ రంగానికి పునాది వేసి ఐటీ రంగములో మరియు దేశములో విప్లవాత్మకమై న మార్పులు తెచ్చి ఐటీ రంగానికి వన్నె తెచ్చిన మహా నాయకుడు పెద ప్రజల కొరకు పరితపించే వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు అయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ నాయకుడు కృషి చేయాలి ఇందిరమ్మ రాజ్యములో ప్రజా ప్రభుత్వంలో ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అందరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు ఈ కార్యక్రమములో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్ డీసీసీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ డీసీసీ కార్యదర్శి ఉప్పల భాస్కర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం బిసి సెల్ మండల ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేష్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాశం జయప్రకాశ్ యువజన నాయకుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ యాచారం గ్రామాశాఖా అధ్యక్షుడు రెడ్డి వెంకట్ రెడ్డి కొత్తపల్లి గ్రామా ప్రెసిడెంట్ రాణి భాయ్ చౌధర్పల్లి గ్రామా అధ్యక్షుడు శ్రీశైలం నాయకులు, ముచ్చర్ల యాదగిరి వెంకటేష్, జంగయ్య యాదయ్య వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామంలో మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**దేశప్రజలకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**మంచాల వెలుతురు ఆగస్టు 20:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో స్వర్గీయ భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల బాషా ప్రధానకార్యదర్శి దాసరమోని రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన ఆరుట్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ భారతరత్న ప్రధాని రాజీవ్ గాంధీ పెద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టీ కాంగ్రెస్ పార్టీ కి మంచి పేరు తేవడమే కాకుండా దేశ ప్రజల గుండెలో దేవుడిలా కొలువైన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు స్వర్గీయ భారత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశ ప్రజలు మరువ లేనివి అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాజీవ్ గాంధీ గారి ఆశయ సాధన కోసం పనిచేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాంబాలబుగ్గ రాములు గ్రామ ఉపాధ్యక్షుడు తలారికృష్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్ మార బౌరామ్మ లక్ష్మన్ బుట్టి కృష్ణ బుగ్గ రాములు మాజీ సర్పం చులు మేగావత్ మోహన్ నాయక్ అనంగల్ల యాదయ్య యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరమోని అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ అంతటి రాజుగౌడ్ మార సురేష్ వెదిరె లక్ష్మరెడ్డి మాంకు ప్రవీణ్ సుంకరి దానయ్య గౌడ్ మెగావత్ లక్ష్మణ్ నాయక్ ఎన్నుదుల మహేష్ తవిటి యాదయ్య ముదిరాజ్ యండి ఆశ్రాఫ్ భాస్కర్ చీరల జగన్ ఏర్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల అదుపులో మావోయిస్ట్ నేతలు

**- రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత ఒకరు**

**హైదరాబాద్,ఆగస్టు20( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర పోలీసులు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చారు. మావోయిస్టు ఉద్యమంలో కీలక స్థానంలో ఉన్న ఇద్దరు ముఖ్య వ్యక్తులు తాజాగా పోలీసుల వలలో చిక్కారు. అందులో రాష్ట్ర కమిటీ– సభ్యురాలు సునీత ఒకరు. ఆమె మావోయిస్టు కేంద్ర కమిటీ– సభ్యుడు సుధాకర్ భార్యగా గుర్తించారు. సుదీర్ఘకాలంగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీ కార్యక్రమాలను నడిపిస్తున్న సునీత అరెస్టు మావోయిస్టు నేతృత్వానికి పెద్ద దెబ్బగా పోలీసులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మరో మావోయిస్టు నాయకుడు చెన్నూరి హరీష్ కూడా స్వచ్ఛందంగా లొంగిపోయాడు. మావోయిస్టు కదలికలు ఎక్కువగా ఉన్న తెలంగాణ–ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పరిణామం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. ఆయన లొంగిపోవడమే కాకుండా, ఇప్పటి వరకు మావోయిస్టుల కార్యకలాపాలపై తనకు తెలిసిన విషయాలను అధికారులకు వెల్లడిస్తున్నట్లు– సమాచారం. ఇక ఈ తాజా పరిణామాలు మావోయిస్టుల భవిష్యత్ వ్యూహాలకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ, ఛత్తీస్గఢ్లో మావోయిస్టు బలగాలను సమీకరించే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, అగ్రనేతల అరెస్టులు, లొంగిపోవడం వారిలో ఆందోళనను పెంచుతున్నట్లు– ఇం–టె–లిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర పోలీసులు ఇప్పటికే మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను మరింత వేగవంతం చేశారు. అడవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్లను కట్టు–దిట్టం చేస్తూ, భూగర్భంలో దాక్కున్న ఇతర నేతలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో సునీత అరెస్టు, హరీష్ లొంగిపోవడం మావోయిస్టు కదలికలను బలహీనపరిచే అవకాశం ఉందని అధికారులు విశ్వసిస్తున్నారు.

## దేశ యువతకు ఆదర్శం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ

**- బాలగౌని వెంకటేష్ గౌడ్ మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి**



**పోచారం వెలుతురు ఆగస్టు 20:**
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప లోని ప్రధాన కూడలి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద బుధవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగౌని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలు అర్పించారు టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు రాజీవ్ గాంధీ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాదులో హైటెక్ సిటీకి పునాది పడింది రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలి రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేవరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ మాజీ వార్డు సభ్యులు యు వెంకటేష్ పల్లపు రమేష్ గంధమల్ల రమేష్ గౌడ్ మధుకర్ రెడ్డి జాఫర్ హుస్సేన్ వినయ్ ప్రవీణ్ వి లక్ష్మి పావని లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

- ఎస్సై డి. నాగరాజు రామన్నపేట పోలీస్ స్టేషన్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 20** మండల పరిధి లోని వివిధ గ్రామాలకి చెందిన గ్రామస్థులు, గ్రామ పెద్దలు, మత్స్య కార్మికులకు, యువత కు తెలియజేయునది. గత కొద్దీ రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, వాగులు చెరువులు కుంటలు నిండి, వరద ఉధృతంగా ప్రవహిస్తున్నాయి, కావున మీ సమీపంలోని చెరువులు, కుంటలు, నీటి కాలువ ల వద్ద ఎవరైనా చేపలు పట్టడానికి, సెల్ఫీ ఫోటోలు దిగడానికి, స్విమ్మింగ్ చేయడానికి ఉన్నట్లు కనిపించినచో, వారిని హెచ్చరించి,అక్కడి నుండి పంపించగలరు. చేపలు పట్టడానికి వెళ్లి వలిగొండ లో ఒకరు బొమ్మలరామారం లో ఒకరు , భువనగిరి రూరల్ ఏరియా ఇద్దరు మృతిచెందారు. మన మండలం లో ఎవరు కూడా ప్రమాదానికి గురి కారాదు.

## మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 20**

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మల్లికార్జున స్కూల్స్ అధినేత మారేపల్లి మల్లారెడ్డి మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగుల రాజి రెడ్డి, జెల్ల వెంకటేష్, గుత్తా నర్సింహా రెడ్డి, ఎర్ర శేఖర్ గౌడ్, సాగర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, గురజాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సత్కరించిన మాజీ ఎంపిటిసి సాల్వేరు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 20**

మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని స్థానిక మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ బుధవారం సత్కరించారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నోముల శంకర్, ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశవ్, కోశాధికారి శివరాత్రి రమేష్ లను ఆయన శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విలేఖరి వృత్తి అంటేనే కత్తి మీద సాము లాంటిదని, సేవా భావమే ఈ వృత్తికి ప్రధాన ఆయుధమని ఆయన అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధాన కర్తరిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, తెలియజేయడంలో విలేకరుల పాత్ర అత్యంత ముఖ్యమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి ఇబ్రహీం, భైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, లవణం చంద్రశేఖర్, ఎం.డి. నజీమ్, నడిగోటి కృష్ణ, దేవిరెడ్డి సత్తిరెడ్డి, వీరమల్ల రమేష్, ఎండి ఇర్ఫాన్, కైరం కొండ సంతోష్, నాయకులు నక్క యాదయ్య, నగేష్, శ్రీరాములు, శ్రీకాంత్, లవనం తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట లో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 20**

పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌక్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు రాజీవ్ గాంధీని ఆయన దేశానికీ చేసిన సేవలు మరువలేనివని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్,మొహమ్మద్ నాసర్,వనం చంద్రశేఖర్,మొహమ్మద్ రెహాన్, మొహమ్మద్ అక్రం, సాల్వేర్ లింగం, కొత్తపెల్లి అబ్రహం కుమార్, గురజాల అంజిరెడ్డి,కోట సుధాకర్, కేశవ దాస్ వెంకటేశం,ఆముద లక్ష్మణ్,కె అనంత కుమార్ ,గురుకు శివ,మేడి శంకరయ్య,గొలుసుల ప్రసాద్, మోటే రమేష్,పెద్ద గోని వెంకటేశం, ఎండి కరీం,మీర్జా ఖదీర్ ,మహమ్మద్ రిజ్వాన్,మోటె మహేష్,ఎండి అజార్,రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాటకు బహువచనం ప్రజానాట్యమండలి

**- సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**

**- రామన్నపేటలో ఘనంగా ప్రజానాట్యమండలి వీధినాటకోత్సవాలు.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 20**

ప్రజా పాటకు బహువచనం ప్రజానాట్యమండలి అని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో జానపద వీధి నాటకోత్సవాలకు గ్రామీణ వృత్తి కళాకారులు వందలాది మంది హాజరై స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం నుండి ర్యాలీగా రావడం జరిగింది. ఈ



సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జానపద కళాకారుల భారీ ప్రదర్శనను ప్రజానాట్యమండలి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో జరిగిన వీధినాటక ఉత్సవాల సభలో మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి ప్రజా పోరాటాల వరకు ప్రజానాట్యమండలిది వన్నెతెగ్గని పాత్ర అని అన్నారు. జానపద రూపాలు అంతరించిపోతున్న ఈ తరుణంలో సబ్బండ కళారూపాల ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని ప్రజా కళలకు చావులేదని, భూ ప్రపంచం ఉన్నంతవరకు, ప్రజా పోరాటాలు ఉన్నంతవరకు పాటకు ప్రాణం ఉంటుందని అన్నారు.రామన్నపేట మండల ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సుద్దాల హనుమంతు నడయాడారని వారి యాదిలో కళా ప్రదర్శన నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు.ప్రజా పోరాటాలకు ఆయుధం ఇచ్చింది కళారూపాలే అని మాజీ శాసనమండలి సభ్యులు ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో వస్తున్న వింత పోకడలో ప్రజా కళలు పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళుతున్నాయని. సినిమాలు ఇతర రూపాల్లో అవి వికృత రూపం దాల్చుకుంటున్నాయని అన్నారు.ప్రజానాట్యమండలి ప్రజల కళారూపాలను భుజానికి ఎత్తుకొని ముందుకు పోవాలని అన్నారు. అనంతరం చందు యక్షగానం భాగవతం కోలాటం డబ్బులు బుర్రకథలు అనేక కళారూపాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కోఆర్డినేటర్, ప్రజా గాయని వేముల పుష్ప, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, మాజీ నాయకులు ఎండీ జహంగీర్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు, దేశపాక రవి, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కూరెళ్ళ నరసింహాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పుల వెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు మేడి పృథ్వి, గంటపాక శ్రీకృష్ణ, కందుల హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

- చింతపల్లి సతీష్ గౌడ్



**దేవరకొండ వెలుతురు ఆగస్టు 20:** దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని దేవరకొండ, కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రాల్లో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవరకొండ, కొండ మల్లేపల్లి పట్టణాలలో కొంతమంది వ్యక్తులు విద్య ను వ్యాపారంగా మార్చి, అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లను, ప్రైవేటు హాస్టల్ లను నిర్వహిస్తూ పిల్లల భవిష్యత్తు, వారి ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని ఆరోపించారు. ఈ కోచింగ్ సెంటర్లకు విద్యాశాఖ నుండి ఎలాంటి గుర్తింపు లేకుండా నడిపిస్తూ, తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ వేలకు వేల ఫీజులను అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లను గుర్తించి వాటిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి మల్లేష్, బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం దేవరకొండ మండల అధ్యక్షులు పోతురాజు ధనరాజ్ యాదవ్, బీసీ పొలిటికల్ జేఏసీ దేవరకొండ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సత్యం, బీసీ పొలిటికల్ జేఏసీ యువజన విభాగం డిండి మండల కార్యదర్శి కుంభం సిద్ధూ గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ విద్యార్థి చందంపేట మండల అధ్యక్షులు పచ్చిపాల మహేష్ యాదవ్, చింతపల్లి గోపి గౌడ్, గొడుగు శివ యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

- మొక్కలు తీర్చుకున్న మహిళలు



**మునుగోడు వెలుతురు ఆగస్టు 20:**

నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో పలు బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల వస్త్రాలు ధరించి. డబ్బు చప్పులతో బోనాలు ఎత్తుకొని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్.బొడ్డు చంద్రమౌళి.బొడ్డు యాదయ్య.పాలకూరి పరమేశం కుల పెద్దలు పాల్గొన్నారు.

## పార్టీ కి సంబంధం లేని దొంగ నాయకులతో తెలిసి తెలియక కార్యక్రమాలలో పాల్గొనవద్దు

**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరిమి ఓంకారం, అనంత చంద్రశేఖర్ గౌడ్**




**చండూరు వెలుతురు ఆగస్టు 20:**

కాంగ్రెస్ పార్టీ నాయకులము అని చలామణి అయ్యే పార్టీ కి సంబంధం లేని దొంగ నాయకులతో తెలిసి తెలియక కార్యక్రమాలలో పాల్గొనవద్దు ఏదైనా మన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమాచారంతో పాల్గొనే కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రతి కార్యకర్త కి తెలియచేస్తున్నాం. ఒక వేళ పాల్గొన్న వారి పై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు ఈవిషయంపై పాత్రికేయమిత్రులు గమనించగలరని మనవి.

## చేగుంట మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 20:-** స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని చేగుంట మండల కేంద్రంలో అలాగే జిల్లా వ్యాప్తంగా జరిగిన వేడుకలలో చేగుంట మండలం చందాయిపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు పాల్గొన్నారు.స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా చేగుంట మండలంలో రాజీవ్ గాంధీ నివాళులు అర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్




ప్యాక్స్ చైర్మన్ పరమేష్.మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ .కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జూకంటి రాజా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ పట్ల కాంగ్రెస్ కు ఉన్న చిత్తశుద్ధిని గ్రహించాలి..

**- ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని రెఫర్ చేయని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతో రాజకీయ డ్రామాలు చేస్తుంది..**

**- బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టిన ఎన్డీఏ సర్కార్..**

**- తెలంగాణకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు...**

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్..**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 20:**

బీసీల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని , ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనిబిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఘాటుగా విమర్శించారు . బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటించుకోవచ్చునీ, . దీనిపై ఎవరికి అభ్యంతరం లేదన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదని, సమతుల్యత ఏమీ పాటించడం లేదని తెలిపారు. నిత్యం కాంగ్రెస్ పార్టీ బీసీ జపమే చేస్తోంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఓబీసీ అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టిందన్నారు. రాహుల్ గాంధీ తానే ఓబీసీల ఉద్ధారకుడని చెప్పుకుంటున్నాడు. ఆయన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణనే రోల్ మోడల్ అంటున్నాడు. కానీ వీరి మాటలు, మాయమాటలే తప్ప ఆచరణలో ఏదీ జరగడం లేదని ఘాటుగా విమర్శించారు.కులగణన చేశామని గొప్పలు చెప్పుకుంటూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కానీ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని కూడా నిలబెట్టలేకపోవడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బట్టబయలు చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బీసీ వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా ఉండేది బిజెపి మాత్రమేన న్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరతను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణం అందించడానికి చర్యలు తీసుకున్నందుకు ప్రధాని మోదీ ,కేంద్ర మంత్రులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## పెన్షన్ల పెంపుకై ఈనెల 24న జహీరాబాద్‌కు రానున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**- వికలాంగులు వృద్ధులు, వితంతువులు, పెన్షన్ దారులు స్వచ్ఛందగా తరలి రావాలని పిలుపు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఎన్ కన్వెన్షన్లో హాల్ లో బుధవారం ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి అధ్యక్షతన, రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ ల సమన్వయంతో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి జలదంకి నరసింగరావు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగులకు రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలకు, ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని ఆరోపించారు. ఇందులో భాగంగానే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ నెల 22న జహీరాబాద్ పట్టణానికి విచేస్తున్న సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గము నుండి వికలాంగులు వృద్దులు, వితంతువులు, పెన్షన్ దారులు అందరూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ న్యాల్కల్ మండల ఇంచార్జి, మైకల్ మాదిగ ఝరాసంగం మండల అధ్యక్షులు, రవికుమార్, కోహిర్ మండల అధ్యక్షులు, నిర్మల్ మాదిగ, మొగుడంపల్లి మండల అధ్యక్షులు, రాజు, మనోజ్, నగేష్, యేసప్ప, రాజేందర్, సింగితం రాజు, అబ్రహం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సోమ ప్రశాంత్ కు డాక్టరేట్



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్ట్ 20 :**
నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సోమ విట్టల్ కొడుకు సోమ ప్రశాంత్ కు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా హైదరాబాదులో నిర్వహించిన ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవ సమావేశంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. కాగా సోమ ప్రశాంత్ జెన్కోలో ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. నారాయణఖేడ్ మారుమూల ప్రాంతానికి చెందిన సోమ ప్రశాంత్ పిహెచ్డి పూర్తి చేయడంతో ఇక్కడ విద్యావేత్తలు, టీచర్లు అతన్ని ప్రత్యేకంగా అభినందించడంతోపాటు యువత అతని స్ఫూర్తిగా తీసుకోని ఉన్నత చదువులు చదవాలని కోరుకుంటున్నారు.

### క్రిస్టియన్, అల్లిపూర్ రోడ్, సైడ్ డ్రమ్స్
## తక్షణమే నిర్మించాలి

**- ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోరా...**
**- సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్...**
**- సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, అల్లిపూర్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, తక్షణమే కొత్త రోడ్డు వేయాలని, సైడ్ డ్రెయిన్స్ నిర్మించాలని, విధి లైట్లు పడేలా చూడాలని సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డును కనీసం పట్టించుకున్న నాధుడు లేకపోవడం, అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రోడ్డున ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. సంతకాల సేకరించి అధికారులకు ప్రజాప్రతినిలకు వినతిపత్రం ఇస్తామని అయినా స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజాసంఘాల నాయకులు నరేష్ కిరణ్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గంలో రూ.3.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు వెలుతురు ఆగస్టు 20:**
పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన 7 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ?3,77,500 విలువైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదం చేస్తుంది. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడైన దరఖాస్తుదారునికి సమయానికి సహాయం అందేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ సహాయాన్ని అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

**- చర్యలు తీసుకోని పక్షంలో బీజేపీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యనిస్తాం...**
**- జహీరాబాద్ పట్టణ బీజేపీ అధ్యక్షులు పూల సంతోష్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 20:**
జహీరాబాద్ పట్టణంలో లాల్ సాబ్ మహేల లో గల పాత ఏమార్వో కార్యాలయం ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం జహీరాబాద్ పట్టణ బీజేపీ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ, ఏమార్వో, మున్సిపల్ కమీషనర్ లకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... జహీరాబాద్ పట్టణంలోని లాల్ సాబ్ మహేల లో గల పాత ఏమార్వో కార్యాలయం యొక్క సుమారు 8000 వేల చదరపు గజాల భూమిని గత 2 రోజులుగా కొందరు హైదరాబాద్ వ్యక్తులు ఇట్టి భూమి మాది అని అక్కడ పొదలను, ఇతర పనులు చేస్తూ అక్కడ ప్లాటింగ్ చేస్తున్నాం అని అన్నారు. అదేవిదంగా మరి కొందరు అక్కడ భూమి మస్జిద్ కు సంబదించిన భూమి అని బోర్డు పెట్టించారు. ఈ విధంగా ప్రభుత్వ భూమిలో ప్రవేట్ వ్యక్తులు ఆక్రమించుకొని విచ్చల విడిగా పనులు చేస్తున్నారు. ఇట్టి విషయం పై బీజేపీ తరుపున స్థలాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న విషయాని పూర్తిగా గమనించి ఆర్డీఓ, ఏమార్వో, మున్సిపల్ కమీషనర్ లకు పిర్యాదు చేయడం జరిగింది. ఒక వేళ ఇట్టి విషయంలో చర్యలు తీసుకోక పోతే బీజేపీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్ సుధీర్ భండారి బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గుల సంతోష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సోమ అనిల్, గద్దం శ్రీధర్, సురేష్ పూరి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిర్వాహకులు ముందస్తు సమాచారం ఇవ్వడం తనిసరి

**- జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ ఎం కాశీ నాథ్ విజ్ఞప్తి...**




**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక ప్రతిమను ప్రతిష్ఠించదలచినవారు ముందస్తుగా జహీరాబాద్ రూరల్ పోలీసులకు ఆన్లైన్ https://policeportal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా గణేష్ విగ్రహ వివరాలు నమోదు చేసి అట్టి పూర్తిచేసిన సమాచారం యొక్క కాపీని పోలీస్ స్టేషన్ నందు సమాచారం నిమిత్తం అందించాలని స్థానిక గ్రామీణ ఎస్ఐ ఎం. కాశీ నాథ్ సూచించారు. ఈ మేరకు బుధవారం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారికి జహీరాబాద్ రూరల్ పోలీసుల తరఫున పలు సూచనలు చేశారు. 1.పోలీసులకు ఆన్లైన్ లింకులో సూచించిన వివరాలు పొందుపరిచిన అనంతరం, పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుంది. ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. 2.వినాయక మండపం ఏర్పాటు చేయదలచిన ప్రదేశం వివరాలతో పాటు నిమజ్జనం చేసే ప్రదేశం, రోజు, సమయం మరియు దారి వంటి వివరాలను కుడా ఈ లింక్ ద్వారా నమోదు చేయవలిసి ఉంటుందన్నారు. 3.బహిరంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై, కాలిబాటలపైన ప్రతిష్ఠించరాదన్నారు. అలాగే ఎట్టి పరిస్థితులలోను జనజీవనానికి అంతరాయం కలిగించరాదని సూచించారు. 4.గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనే విధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. 5.గణేష్ మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి మరియు భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు. 6. మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు. ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 7.పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద, ప్రార్థనా మందిరాల వద్ద పెద్ద శాబ్దాలతో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయరాదన్నారు. అదేవిదంగా ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాఖ్యలు చేయడం, పాటలు పెట్టడం వంటివి చేయరాదని తెలిపారు. 8.గణేష్ మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. 9.గణేష్ మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. 10.మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సి.సి.టివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేయకూడదని సూచించారు. 11.గణేష్ మంటపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 12. గణేష్ మంటపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. 13. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి వచ్చే పోలీస్ అధికారికి మంటప వాలంటీర్లు సహకరించాలన్నారు. 14.మట్టి వినాయక విగ్రహాలను పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 15.మితిమీరిన విగ్రహ పరిమాణల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున విగ్రహ పరిమాణాలలో పరిమితులు పాంటించాలన్నారు. 16.అత్యవసర సమయంలో, ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100 కు గాని, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.


# కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలి

**- కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వత్తాసు...**
**-సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 20:**
కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను యాజమాన్యాలు, పారిశ్రామిక వేత్తలు దోచుకుంటుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని, వందల రేట్లు నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతూ ఉంటే పదుల రేట్లు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు పెంచకపోవడం సరైన పద్ధతి కాదని, తక్షణమే కనీస వేతనం 26,000 నిర్ణయించి ఇవ్వాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికుల క్యాంపెన్లో భాగంగా ఈరోజు పలు పరిశ్రమలలో సర్వే నిర్వహించిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది మంది కార్మికులకు కాకుండా గుప్పెడు మంది పెట్టబడుదారులకు పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలుకుతూ కోట్లాదిమంది కార్మికుల కడుపు కొట్టడం సరైనది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 11 సంవత్సరాలకు పైగా కనీస వేతనాల జీవోలను సవరించకుండా కార్మికులను మోసం చేస్తున్నారని అన్నారు. తక్షణమే కనీస వేతనాల జీవోలను సవరించి కనీస వేతనం 26000 ఉండే రకంగా నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులు, కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ పోచయ్య ఇంట్లో సత్యనారాయణ వ్రతం హాజరైన ప్రముఖులు



**మెదక్ తూప్రాన్, ఆగస్టు, 20. వెలుతురు న్యూస్ :**
మెదక్ జిల్ల తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, తూప్రాన్ మండల బిజెపి మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య గారి నివాసంలో బుధవారం ఉదయం ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజారీ సలాక ఆత్రేయ శర్మ మార్గదర్శకత్వంలో సత్యనారాయణ వ్రతాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. తూప్రాన్ మండలంలోని ప్రముఖులు ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు కిష్టాపూర్ గ్రామం లోని ముఖ్యులు, గౌరవనీయులు, రాజకీయ నాయకులు, స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పోచయ్య గారిని అభినందించారు. వ్రతం అనంతరం భక్తులు సామూహిక భోజనంలో పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామి అనుగ్రహంతో శాంతి, సౌభాగ్యం, ఆరోగ్య సమృద్ధులు కలగాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిట్ల పోచయ్య దంపతులు, కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు రవి, వెంకట్, మల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ , గద్దం ప్రశాంత్ కుమార్ , కమ్మరి శ్రీనివాస్ చారీ ప్రాజప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇమామ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆది మల్లేష్ గారి అమ్మ ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ కు గురై ప్రస్తుతం పెనేషియా మెరిడియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాస్పిటల్‌కు వెళ్లి ఆమెను పరామర్శించారు.

**పటాన్‌చెరు వెలుతురు ఆగష్టు 20:**

## కేసముద్రం మండల కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులుగా రడం వెంకన్న ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్





**కేసముద్రం, వెలుతురు ఆగష్టు 20:**
కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం కేసముద్రం మండల సభ్యులు సంఘం యొక్క 18వ, వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించుకున్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా రడం వెంకన్న ( మాజీ సర్పంచ్)ని సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్ ను ,బండారు విజేందర్ ను కోశాధికారి గా, ఉపాధ్యక్షులుగా పెద్దగాని రాము,చీకటి వెంకట్రాం నరసయ్య,మాచర్ల నవీన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు కన్నె యాకయ్య గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, చిర్రా ఏకాంతం గౌడ్, బండారి దయాకర్ గౌడ్, కౌండిన్య గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు వెలుతురు ఆగష్టు 20:**
భారతదేశ మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ వారి నివాసంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన స్మృతిని స్మరించుకున్నారు. శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ "రాజీవ్ గాంధీ గారు ఆధునిక భారతానికి పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని, ఐటీ, టెలికాం విప్లవానికి దారి తీసారన్నారు. ఆయన కలలను నెరవేర్చడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మం" అని పేర్కొన్నారు.

## తెలంగాణ బచ్చావో ముమెంట్ అవిర్భావ ప్రరంభం





**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**

అగస్టు 20వ తేది నాడు హైదరాబాద్ బాషిరాబాగ్ లో తెలంగాణ బచావో మూమెంట్ వ్యవస్థాపకులు పిడమర్తి రవి తెలంగాణ ఉద్యమకారులు మాజీ తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిలుపుమేరకు తెలంగాణ బచావో మూమెంట్ ఆవిర్భావ దినోత్సవంకి వెళ్ళిన జహీరాబాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పి. రాములు నేత తెలంగాణ ఉద్యమకారులు మొహమ్మద్ ఇమ్రాన్ గారు తెలంగాణ ఉద్యమకారులు జె. రవికిరణ్ మాజీ సర్పంచ్ మరియు మాదినం శివప్రసాద్ సీనియర్ నాయకులు గార్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలి వెళ్లి తెలంగాణ బచావో మూమెంట్ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొని తమ వంతు మద్దతును తెలిపారు ఈ ఉద్యమ స్ఫూర్తిని జహీరాబాద్ నియోజకవర్గం లోని ప్రతి మారుమూల గ్రామమైన పల్లెలోకి తీసుకువెళ్తామని తెలంగాణ దోపిడిదారులను కల్తీ నకిలీ వ్యాపారస్తులను తరిమి కొడతామని జహీరాబాద్ నియోజకవర్గం కార్మికులను పరిరక్షించి వారి సంక్షేమం కోసం పాటుపడతామని తెలిపినారు.

## రాజీవ్ వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా

**- ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్ గా నిలిచా**

**- వరంగల్ రాజీవ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**





**వరంగల్ వెలుతురు ఆగస్టు 20:**

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వల్లనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని... ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా,సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళుతున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

**- ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ**

**- సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు**

**హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):**

హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగుచూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు– అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయమాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ –టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు– చేసినట్లు– దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు– అధికారులు గుర్తించారు. ఏవి సొల్యూషన్స్, శ్రీనివాస అనలిటిక్, ట్రేడ్బుల్ –టె–క్నాలజీ, ఐఐటి క్యాపిటల్ –టె–క్నాలజీ పేర్లతో డబ్బులు వసూలు చేసినట్లు– సమాచారం. ఈ సంస్థలు తమను ఇఊ÷ూ, ఊ÷ూఇఒ లో నమోదు అయిన కంపెనీలుగా ప్రచారం చేసుకొని ప్రజలను నమ్మించారు. కానీ వాస్తవానికి పెట్టు–బడులు అన్నీ మోసపూరిత పథకాలే. పలు రాష్ట్రాల్లో కూడా ఈ కంపెనీలు ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు– తెలుస్తోంది.

## కేసముద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సర్వీస్ పాయింట్ ప్రారంభం

ముఖ్య అతిధులుగా అల్లం నాగేశ్వర్ రావు, సమ్మిగౌడ్ చిలువేరు..










**కేసముద్రం వెలుతురు ఆగస్టు 20:**

కేసముద్రం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భవనం పైన గల మొదటి అంతస్తులో టాటా AIA లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆఫీస్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది.. దీనికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, RTA మెంబెర్ రావుల మురళీ, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, అంబటి మహేందర్ రెడ్డి టాటా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ కే లక్ష్మణ్, సీబీఏ వీరేశం, రెడ్డి మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి చందా గోపి,బాలు నాయక్,సుధాకర్, జాఫర్, తుంపిల్ల వెంకన్న, వీరన్న, ఉపేందర్, టాటా SBA, సత్యం , నగేష్ ,కొండల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్వవ అనంతరం టాటా లైఫ్ ఇన్స్యూరెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించే మేనేజర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవిత భీమా అనేది తప్పని సరిగా కల్పించాలనే సంకల్పం తో బుధవారం రోజున టాటా ఆఫీస్ ప్రారంభించటం చేయడం జరిగినది. అలాగే సీనియర్ లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లానర్ డాక్టర్ మోహన్ నాయక్, వనిత మాట్లాడుతూ కేసముద్రం మండల ప్రజలు, పట్టణ వాస్తవ్యులు అందరూ కూడా ఈ సర్వీసు పాయింట్ ను ఉపయోగించుకోగలరని తెలియజేశారు..

## త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

**- నకిలీ మందుల అమ్మకాలపై కఠిన ర్యలు**

**- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):**

త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ– అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం (కుష ÷ూషశశస షశషా)



మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహారించాలని నిర్దేశిరచారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసివేయాలని ఆదేశించారు నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశర చేశారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. యాంటిబయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించి యాంటిబయాటిక్స్ అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డ్రగ్ –టె–స్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మందులు, క్వాలిటీ– ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

## ఖైరతాబాద్‌లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**- దేశంలో సంస్కరణలకు ఆద్యులు రాజీవ్ గాంధీ**

**- ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ చేసిన కృషితో నేడు మనం అగ్రదేశాల సరసన నిలబడ్డాం**

**- దూర దృష్టి గల నాయకులు రాజీవ్ గాంధీ**

**- గాంధీ కుటుంబ పై బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది**

**- దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసింది**








**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 20:**



ఖైరతాబాద్ సోమాజిగూడ సర్కిల్‌లో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి తెలంగాణ పీసీసీ( ఎమ్మెల్సీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీపిసిసి చీఫ్ మాట్లాడుతూ...దేశానికి సంస్కరణలకు ఆద్యులు రాజీవ్ గాంధీ అని, ప్రపంచంతో పోటీ పడేలా భారత్‌ను నూతన దారిలో నడిపించిన దూరదృష్టి గల నాయకుడు అని తెలిపారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాలని ఓటు వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించడం రాజీవ్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని గుర్తుచేశారు. ఆయనను కోల్పోవడం దేశానికి దురదృష్టకరమని పేర్కొన్నారు. నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దేశం దూసుకుపోతుంటే, దానికి రాజీవ్ గాంధీ కాలంలో సాంకేతిక రంగానికి ఆయన వేసిన బాటే కారణమని ఆయన తెలిపారు. అన్ని రంగాల్లో విజనరీగా నిలిచిన ఆయన భావితరాలకు స్ఫూర్తిగా




నిలుస్తారని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తావించిన మహేష్ గౌడ్, ప్రధాని పదవిని తృణప్రాయంగా వదిలేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఒకవైపు ఉంటే, పదవుల కోసం ఎంతకైనా దిగజారే మోదీ–అమిత్ షా మరోవైపు ఉన్నారని విమర్శించారు.పదవుల కోసం ఓట్లు చోరీ చేసే స్థాయికి బీజేపీ దిగజారిపోయిందని, మూడోసారి గద్దెనెక్కిన మోదీకి, రాహుల్ గాంధీకి పోలికే లేదని ప్రశ్నించారు. నెహ్రూ వారసత్వాన్ని చెరిపేయాలనే ప్రయత్నం బీజేపీ నేతలు చేస్తున్నారని, సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజమైన కాంగ్రెస్‌వాదని, ఆయనను తమవారిగా చేసుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.బీజేపీ కుట్రలను తిప్పికొట్టే బాధ్యత యువతపై ఉందని, చరిత్ర తెలుసుకోవాలని యువతరానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్,ఎమ్మెల్యే దానం నాగేందర్ ,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్లు మెట్టు సాయికుమార్, కాల్వ సుజాత , మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద,,కార్పొరేటర్లు సంగీతా యాదవ్,విజయ లక్ష్మీ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

తల్లి తండ్రి ప్రత్యక్ష దైవాలు, కనిపించని దైవాన్ని పూజించే నీవు కనుల
ముందు వున్న దైవాన్ని విస్మరించకు

తల్లి భూమి కన్న గొప్పది, తండ్రి ఆకాశంకన్న గొప్పవాడు

నీవు పుట్టలని రాళ్లకు పూజించారు, రాయివై వారిని బాదించకు

గోరు ముద్దలు, ముద్దు మురిపాలతో పెంచారు నిన్ను

అమృతాన్ని పంచిన వారిపై విషాన్ని చిమ్మకు చిమ్మకు నీవు తడిపిన పక్కలో
వారు పడుకొని నిన్ను పొడి పోత్తిలలో పడుకోపెట్టారు

నీ దారిలో పూలు పరిచారు ముల్లువై వారిని బాదించకు

నీవెంత సంపాదించినా తల్లిదండ్రులకు సరిరాదు

ఏదైనా మళ్ళి సంపాదించవచ్చు,
తల్లిదండ్రులను సంపాదించలేవు

అందరిని మరచినా తల్లిదండ్రులను
మరువకు ప్రతిక్షణం నీ మేలు కోరేదివారే




రచన
డి. అంబేద్కర్
యచ్.సి.యు


## గిరిజన తండాల్లో రోడ్లు, మైళిక వసతులకు పెద్దపీట

- గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు
- ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి



హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):
రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై- రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- , వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై- కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టైయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు-, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయిలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పించన్ ను 3000 రూపాయాలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చండి

- లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక



హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):
తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు డిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

# స్థితప్రజ్ఞ: భగవద్గీతలో ఒక సమతుల్య మనస్సు యొక్క మహా సిద్ధాంతం

### పరిచయం

భగవద్గీత, ఇది కేవలం ఒక ఆధ్యాత్మిక గ్రంథం మాత్రమే కాదు, జీవితాన్ని ఎదుర్కొనే ఒక సూక్ష్మమైన మనస్తత్వశాస్త్రం కూడా. ఈ శాస్త్రం యొక్క కేంద్రాభిప్రాయాలలో "స్థితప్రజ్ఞ" ఒకటి. స్థితప్రజ్ఞ అంటే "స్థిరమైన బుద్ధి కలిగిన వ్యక్తి" లేదా "సమతుల్య చిత్తంతో ఉన్న వ్యక్తి". భగవద్గీత యొక్క రెండవ అధ్యాయం, ఇది "సాంఖ్య యోగం"గా పేరుగాంచింది, ఇందులో భగవాన్ శ్రీకృష్ణుడు అర్జునుడికి స్థితప్రజ్ఞ యొక్క లక్షణాలను వివరంగా వివరిస్తాడు. ఇది జీవితంలోని ఉత్తాలాలను, సుఖదుఃఖాలను దాటి ఒక అచంచలమైన శాంతిని, సమతుల్యతను పొందిన మనిషి స్థితి.

స్థితప్రజ్ఞ యొక్క నిర్వచనం మరియు ప్రాథమిక లక్షణాలు భగవద్గీతలో (2.55-72) స్థితప్రజ్ఞ యొక్క లక్షణాలు వివరంగా చర్చించబడ్డాయి. ఇవి కేవలం సిద్ధాంతాలు కాదు, ఆచరణలో అమలు చేయదగిన మానసిక గుణాలు.

**1. ఇంద్రియాలపై నియంత్రణ (ఇంద్రియ సంయమనం):**

స్థితప్రజ్ఞుడుతన ఇంద్రియాలకు బానిస కాదు, వాటికి యజమాని. బాహ్య ప్రపంచం నుండి వచ్చే శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలను అనుభవిస్తాడు, కానీ అవి అతనిని ఆవేశపరచవు లేదా నిరాశపరచవు. అతను తన మనస్సును ఇంద్రియాల నుండి వెనక్కి లాగుకోవడంలో నిపుణుడు. ఇది ఒక రకమైన మానసిక దృఢత్వం.

**2. సుఖ-దుఃఖాలలో సమతుల్యత:**

ఇదిస్థితప్రజ్ఞత్వం యొక్క అత్యంత ముఖ్యమైన లక్షణం. జీవితంలో సుఖాలు వస్తే ఆనందంతో తేలిపోవడం లేదా, దుఃఖాలు వస్తే నిరాశ చెందడం లేదు. రెండింటినీ జీవిత యాత్రలో వచ్చే-పోయే అనివార్యమైన ఘట్టాలుగా చూస్తాడు. గీతలో (2.14) ఇలా చెప్పబడింది: "హేతుంతు నైవ పశ్యంతి...", అంటే, సుఖదుఃఖాలు క్షణికమైనవి, అనిత్యమైనవి మరియు వాటికి కారణమైన శీతోష్ణస్థితుల (వేసవి-చలి) వలె వచ్చి పోతాయి. వాటిని సహనంతో, సమభావంతో ఎదుర్కొంటాడు.

**3. లాభ-నష్టాలలో సమభావం:**

జయం-పరాజయాలు,లాభం-నష్టం, మాన-అపమానం వంటి ద్వంద్వాల పట్ల అతనికి సమానమైన దృక్పథం ఉంటుంది. ఇది నిష్క్రియాత్మకత కాదు, కర్తవ్యాన్ని నిర్వహించడంలో ఫలితంపై ఆశ లేని స్థితి. అతను తన కర్తవ్యాన్ని చేస్తాడు, కానీ ఫలితం ఏమవుతుందో అనే ఆందోళన లేకుండా.

**4. కామ, క్రోధ, భయం నుండి విముక్తి:**

ఈ మూడుమనస్సు యొక్క ప్రధాన శత్రువులు. స్థితప్రజ్ఞుడు ఈ మూడు రకాలైన మానసిక లక్షణాలు నుండి విముక్తి పొందాడు.

**కామం (కోరిక):**

అనంతమైన, నిరంతరమైన కోరికలు ఉండవు.
క్రోధం (కోపం): కోరికలు నెరవేరకపోతే కోపం పుడుతుంది. కోరికలు లేకపోవడంతో కోపం కూడా ఉండదు.

**భయం:**

నష్టం, మరణం, భవిష్యత్తు అనే అనిశ్చితి పట్ల భయం లేదు, ఎందుకంటే అతను ఆత్మ యొక్క శాశ్వత స్వభావాన్ని అర్థం చేసుకున్నాడు.

**5. ఆత్మజ్ఞానం మరియు ఆత్మసంతుష్టి:**

స్థితప్రజ్ఞుడు తన నిజమైన స్వరూపం (ఆత్మ)ను గుర్తించాడు. అతను శరీరం కాదని, శాశ్వతమైన ఆత్మ అని తెలుసుకున్నాడు. ఈ జ్ఞానం వల్ల, బాహ్య వస్తువులు లేదా వ్యక్తుల నుండి సంతృప్తిని అన్వేషించడం లేదు. అతని సంతోషం అంతర్గతమైనది, ఆత్మలో నిలిచి ఉండేది. అతను "ఆత్మన్యేవాత్మనా తుష్టః" - తనలోనే తాను సంతృప్తి చెందినవాడు. (2.55)

**6. నిశ్చలమైన మనస్సు:**

సాధారణ మనస్సునిరంతరం చంచలంగా ఉంటుంది, ఇంద్రియాల ద్వారా బాహ్య ప్రపంచంలో తిరుగుతూ ఉంటుంది. కానీ స్థితప్రజ్ఞని మనస్సు, గాలిలోని గాలి నిలుపుదల చేయబడినట్లుగా, స్థిరంగా మరియు నిశ్చలంగా ఉంటుంది. ఇంద్రియ వస్తువులు అతనిని ఆకర్షించలేవు లేదా అతని శాంతిని కలవరపరచలేవు.

**7. వివేకం మరియు వైరాగ్యం:**

అతనికినిత్యం (శాశ్వతం) మరియు అనిత్యం (క్షణికం) మధ్య తేడాను గుర్తించే వివేకం ఉంటుంది. అతను శరీరం, సంబంధాలు, సంపదలు అనిత్యమైనవని తెలుసుకున్నాడు. ఈ జ్ఞానం వల్ల, అతనికి వాటి పట్ల అత్యధికమైన ఆసక్తి లేదా లగ్నత (వైరాగ్యం) ఉండదు.

**సారాంశం: ఆధునిక జీవితంలో ప్రస్తుతత**

స్థితప్రజ్ఞ యొక్క ఈ లక్షణాలు ఇవాళ ఈ 21వ శతాబ్దంలో కూడా అంతేగా ప్రస్తుతాంశంగా ఉన్నాయి. నిత్యం మారుతున్న ప్రపంచం, ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, సామాజిక ఒత్తిళ్లు మరియు అనిశ్చితి నిండిన జీవితంలో, స్థితప్రజ్ఞత్వం ఒక మార్గదర్శక సూత్రంగా నిలుస్తుంది.
ఇది మనల్ని బాహ్య పరిస్థితులకు బానిసలుగా మారకుండా, అంతర్గత శక్తి మరియు శాంతిని నిర్మించుకునేలా చేస్తుంది. ఇది ఒక ఆదర్శవాద స్థితి కాదు, కానీ నిత్యజీవితంలో సమతుల్యత, నియంత్రణ మరియు జ్ఞానం ద్వారా సాధించదగిన లక్ష్యం. సుఖదుఃఖాలలో సమత్వాన్ని కాపాడుకోవడం, ఇంద్రియాలను నియంత్రించడం మరియు కర్తవ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి సూత్రాలు ఏ శతాబ్దంలోనైనా, ఏ వ్యక్తి జీవితంలోనైనా విజయం మరియు శాంతిని తీసుకువస్తాయి.

**ముగింపు**

భగవద్గీతలోని స్థితప్రజ్ఞ ఒక పరిపూర్ణ మానవుని ఆదర్శ ప్రతిరూపం. ఇది మనిషిని ఒక భావోద్వేగ జంతువు నుండి ఒక తార్కిక, జ్ఞాని మరియు ఆధ్యాత్మిక ప్రాణిగా మార్చే మార్గాన్ని చూపిస్తుంది. ఈ లక్షణాలను అర్థం చేసుకోవడం మరియు జీవితంలో అమలు చేయడం ద్వారా, ఎవరైనా జీవితంలోని ఉప్పందాలను, సవాళ్లను ధైర్యంగా, శాంతితో మరియు విజయవంతంగా ఎదుర్కోవచ్చు. స్థితప్రజ్ఞత్వం అంటే జీవితం నదిలో మునిగిపోకుండా, దాని పైన ఈదుతూ, దాని ప్రవాహాన్ని గమనించగల సామర్థ్యం. ఇదే గీత బోధించే శాశ్వతమైన జ్ఞానం.




పూర్ణిమ పసుమర్తి


# పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బాలగౌని వెంకటేష్ గౌడ్ మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి
- లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ



పోచారం వెలుతురు ఆగస్టు 20:
మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ మరియు రాజీవ్ గృహకల్ప లో ప్రభుత్వ చౌక ధరల దుకాణల వద్ద బుధవారం ఉదయం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగౌని వెంకటేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేద ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాల పాలన చేసిన ఏ ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన మాటకు కట్టుబడి పేద ప్రజల ముఖంలో సంతోషం చూడడానికి రేషన్ కార్డు లేని ప్రతి పేద వాడి ముఖంలో ఆనందం చూడడానికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేశారు రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి విడుదలవారీగా నూతన రేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అని ఆయన అన్నారు. నూతనంగా రేషన్ కార్డు వచ్చిన పేదవారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదేవిధంగా మా నాయకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగౌని వెంకటేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి డీలర్లు అనిల్ కవిత కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం శంకర్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు సుధాకర్ బాలగోని ప్రవీణ్ గౌడ్ ఆర్ జీకే కాలనీ మాజీ అధ్యక్షులు బలరాం పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ యు వెంకటేష్ పల్లపు రమేష్ గంధ మల్ల రమేష్ గౌడ్ జాఫర్ సేన్ మెండు మధుకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ మహిళా నాయకురాలు వంగాల లక్ష్మి గౌడ్ పావని లతో పాటు లబ్ధిదారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు

- గుంట భూమి కూడా వదలకుండా సర్వే చేయండి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్





ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 20:
ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న పంటలు నీట మునగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రైతులు అధైర్యపడవద్దని అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. అటు అధికారులు సైతం గుంట భూమిని కూడా వదలకుండా నష్టపోయిన ప్రతి భూమిలో సర్వేలు నిర్వహించి, త్వరితగతిన నివేదికలు సమర్పించాలని సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలో గత కురుస్తున్న భారీ వర్షాలతో వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో గత మూడు రోజులుగా విస్తృతంగా ఎమ్మెల్యే పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం జైనథ్ మండలంలోని పెండల్వాడ, బాలపూర్, సాంగ్వి, కౌర తదితర పెన్ గంగా నది పరివాహక గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు వెంటబెట్టుకొని పర్యటించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో దాదాపు 20 నుండి 22 వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా ఉందన్నారు. ప్రస్తుతం రైతుకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని, రైతులెవ్వరు అధైర్యపడవద్దని తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. రైతులు సాయ పెట్టుబడికి తెచ్చిన అప్పులు బ్యాంకు రుణాలను ఏ విధంగా వెసులుబాటు చేయాల లేదా రీ షెడ్యూల్ చేయాలా అనే అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంటా పలువురు వ్యవసాయ శాఖ అధికారులు బిజెపి నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి అశోక రెడ్డి విజయ్ ఉల్లాస్ రెడ్డి నరేష్ రాందాస్ రమేష్ శ్రీకాంత్ రాకేష్. వైభవ్ సంతోష్ పోచినరం తదితరులు ఉన్నారు

## తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

- కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన

న్యూఢిల్లీ,ఆగష్టు20( వెలుతురు):
తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు.ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

# పటిష్టంగా నూతన క్రిమనల్ చట్టాల అమలు

- ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు
- సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్



**అమరావతి,ఆగష్టు20( వెలుతురు):**

నూతన క్రమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్(ఒఈ),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ఈసఈ),మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్ళుకు,ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం వంతం చేయాలని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు,జైళ్ళు, ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాల,బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే -ట్రైనింగ్ అండ్ కెపాసిటీ- బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్,మానిటరింగ్ ఆఫ్ ఆర్గనైజ్డ్ -క్రై-మ్,వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీ కరణ,తగిన సిబ్బంది ఏర్పాటు- ,సిటిజన్ సెంట్రిక్ ప్రోవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇ-మెయిల్ సేవలను సిసిటిఎన్‌స్తో ఇంటిగ్రేషన్,ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఎపి పోలీసులు చేపట్టిన ఎపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,శక్తి యాప్ వంటి వినూతన్న చర్యలను గోవింద్ మోహన్ ప్రశంసించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ కలక్టరేట్లు- సహా డివిజన్,మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పారు.డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో,వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- చెప్పారు.అదే విధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్షియంలో నమోదుకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- తెలిపారు. ఈవీడియో సమావేశంలో జైళ్ళశాఖ డిజి అంజనీ కుమార్,శాంతి భద్రతల అదనపు డిజి ఎన్.మధుసూదన్ రెడ్డి,జైళ్ళశాఖ డిఐజి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## పశుసంవర్ధక శాఖలో

# విశిష్ట సేవలకు పురస్కారాలు

- ఉద్యోగులకు పురస్కారాలు అందచేసిన సంచాలకులు



**విజయవాడ,ఆగష్టు20( వెలుతురు):**

స్వాతంత్ర్య దినోత్సవం - 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖలో వివిధ విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులకు మరియు సిబ్బందికి బుధవారం పశుసంవర్ధక శాఖ సంచాలకులు, డా.టి. దామోదర నాయుడు అవార్డ్స్ అందచేశారు. ఈ కార్యక్రమములో సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు, అదనపు సంచాలకులు, ఆరోగ్య విభాగం, అదనపు సంచాలకులు, ప్రణాళిక విభాగం, సంచాలకులవారి కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది, పురస్కార గ్రహీతలు, పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సంఘ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పశు పోషకులందరుకు స్వాతంత్ర్య ఫలాలు అందాలని, వారు ఆర్ధిక అభివృద్ధి సాదించి, మన శాఖ ద్వారా మన రాష్ట్రము మరింత ఆర్ధిక అభివృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశుపోషకుల ఉన్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మారుమూల ప్రాంతాలలో ఉన్న పశు పోషకులకుసైతం అందే విధంగా చూడాలని కోరారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆశయాలు, ఆకాంక్షలు మరియు స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలకు అనుగుణంగా కార్యోన్ముఖులు కావాలని సిబ్బందికి దిశ నిర్దేశర గావించారు. ముఖ్యంగా పశూత్పత్తులైన పాలు, గ్రుడ్లు మరియు మాంస ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉండేలా చూడాలని ఆకాక్షించారు. విశిష్ట సేవలను అందించిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రోత్సాహకంగా ఈ పురస్కారాలను అందించడం జరిగినదని తెలియజేసారు. కార్యక్రమంలో గౌరవ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధప్రదేశ్ వారు వివిధ హోదాలలో ఉన్న 67 పశుసంవర్ధక శాఖ సిబ్బందిని జ్ఞాపిక మరియు దుశ్శాలువాతో సత్కరించారు. ఇందులో సంయుక్త సంచాలకులు - 1, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు - 3, ఉప సంచాలకులు - 5, సహాయ సంచాలకులు - 7, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు - 8, గణాంక సిబ్బంది -1 కార్యాలయ సిబ్బంది-8, పారా సిబ్బంది - 12 పశుసంవర్ధక సహాయకులు - 4, వ్యాధి నిర్ధారణా ల్యాబ్ సిబ్బంది - 4, గోపాలమిత్రాలు - 3 మరియు ఇతరములు - 11 మంది పురస్కారాలు అందుకున్నారు.

# బొగ్గుగని కార్మిక సంఘం నేతగా కొప్పుల ఎన్నిక



**హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరపున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కవిత అధ్యక్షురాలుగా ఉండగా ఇప్పటికే ఆమెను తొలగించారు. దీంతో ఆమె కార్యకలాపాలకు దూరంగా ఉంది.

# మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

**హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు- చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

- ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలు



**జనగామ,ఆగస్ట్20( వెలుతురు):**

జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతిచెందగా.. ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. ఈ ఘటన జనగామ-సూర్యాపేట హైవేపై వడ్డిచర్ల వద్ద బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వడ్లపూడికి చెందిన దద్దోజు సురేశ్, దివ్య దంపతులు తమ పిల్లలు లోక్షణ, మోక్షజ్ఞ లతో కలసి స్వగ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం భార్యపిల్లలతో కలిసి బొలెరో వాహనంలో కరీంనగర్‌కు బయల్దేరారు. మార్గంమధ్యలో లింగాల ఘనపురం మండలం వడ్డిచర్ల నక్షత్ర గార్డెన్ వద్ద వారి వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. సురేశ్ అక్కడికక్కడే మృతిచెందగా.. దివ్య 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు. పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్‌లోని ఓ గ్రానైట్ కంపెనీలో సురేశ్ పనిచేస్తున్నారు.

# స్త్రీశక్తి పథకం సూపర్ సక్సెస్

- పక్క రాష్ట్రాల్లో అధ్యయనం చేశాం
- ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం
- ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్



**అమరావతి,ఆగష్టు20( వెలుతురు):**

కూటమి ప్రభుత్వం మహిళల కోసం అందించిన స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లోపథకం అమలు తీరును అధ్యయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వ లేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీ-మ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రిక్రల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రిక్రల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. ఘాట్ రోడ్ ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

- ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు
- మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము
- యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం
- అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్



**హైదరాబాద్,ఆగష్టు20( వెలుతురు):**

ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు.మాకు ఢిల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.


https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

## బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్



నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.



# సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

## పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది




సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఒకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

ఫౌజీ నుంచి

# ప్రభాస్ లుక్ లీక్

## అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

# హరిహరవీరమల్లు

## ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్‌ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.




# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు

భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు – 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷-లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది.ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷-లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.



# ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

**- అవసరమైతే నియంత్రణ విధించండి**

**- అమిత్‌షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి**




**న్యూఢిల్లీ,ఆగస్ట్20( వెలుతురు):**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ-వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు-న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.

# భద్రాచలం వద్ద ప్రమాదస్థాయిలో గోదావరి

**భద్రాచలం,ఆగస్ట్20( వెలుతురు):**

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చుతుంది. మొదట ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి నీటి ప్రవాహం ఉంది. ప్రస్తుతం అక్కడ 43.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. తెలంగాణాలోని లక్ష్మీ బ్యారేజ్ నుంచి 9.04 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో భద్రాచలానికి ఇన్ ఎ÷-లో పెరిగింది. దీంతో ప్రతి అరగంటకు అక్కడ ప్రవాహం పెరుగుతోంది. దీనికి తోడు ప్రాణహిత నుంచి వరద నీరు భారీగా చేరడంతో ఉధృతంగా మారింది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ వద్ద 9.90 అడుగుల నీటి మట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లు- పైకి లేపి సముద్రంలోకి 7.40 లక్షల క్యూసెక్కులని విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ వద్ద కూడా నీటి ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

# కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం ఉధృతి



**భూపాలపల్లి,ఆగస్ట్20( వెలుతురు):**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద పోటెత్తింది. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# భారీ వర్షాలతో చెరువుకలు జలకళ

**- అలుగు పోస్తున్న పలు జలాశయాలు**

**కామారెడ్డి,ఆగస్ట్20( వెలుతురు):**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు నిండుకుండలా మారాయి. జిల్లాలోని 414 చెరువులు అలుగు పారుతున్నాయి. 15 రోజుల కిందటివరకు జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో నీటి నిల్వలు లేవు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలాశయాల్లోకి భారీగా నీళ్లు చేరాయి. ఎగువన ఉన్న సింగూర్, పోచారం ప్రాజెక్టుల నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 3 రోజులుగా భారీగా వరద వస్తోంది. నిజాంసాగర్ లో దాదాపు పూర్తిస్థాయిలో నీరు చేరింది. నిజాంసాగర్ ఫుల్ కెపాసిటీ- 17.8 టీ-ఎంసీలుకాగా ప్రస్తుతం 15.943 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ ఫ్లో 80వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. మంగళవారం 16 గేట్లు- ఎత్తి 85 వేల క్యూసెక్కుల నీటిని మంజీరానదిలోకి వదిలారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు కెపాసిటీ- 1.237 టీ-ఎంసీలకు గాను ప్రస్తుతం 1.164 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. 5 గేట్లు- ఎత్తి వరద నీటిని బయటకు వదిలారు. కళ్యాణి ప్రాజెక్ట్ లో పూర్తి నీటిమట్టం 409 మీటర్లు కాగా 408 మీటర్ల వరకు నీరుంది. సింగీతం రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీని పూర్తి మట్టం 416 మీటర్లు కాగా 416 మీటర్ల వరకు నీరు నిల్వ ఉంది. పోచారం, కళ్యాణి, కౌలాస్ సింగీతం రిజర్వాయర్ లు నిండాయి. వానకాలం, యాసంగి పంటలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది. జిల్లాలో మొత్తం 1,515 చెరువులు ఉండగా దాదాపు సగం చెరువులు నిండాయి. 173 చెరువుల్లో 25 శాతం వరకు నీరుండగా, 262 చెరువులు 25 నుంచి 50 శాతం వరకు వరకు నిండాయి. 356 చెరువుల్లో 50 నుంచి 70 శాతం వరకు, 260 చెరువుల్లో 75 నుంచి 100 శాతం వరకు నీళ్లు ఉన్నాయని ఇరిగేషన్ ఆఫీసర్లు చెప్తున్నారు. 414 చెరువులు అలుగుపారుతున్నాయి.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన పాత్ర

**- మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్**



**న్యూఢిల్లీ,ఆగస్ట్20( వెలుతురు):**

మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్‌ఎస్‌ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ అద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల అద్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ముసుగు తొలగలేదు

**- పోరాటాలతో ప్లాంట్‌నుకాపాడుకోవాల్సిందే**

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు**




**విశాఖపట్టణం,ఆగస్ట్20( వెలుతురు):**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రజానీకం యావత్తు ముందుకు రావాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ యు.రామస్వామి విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్రైవేటీ-రణను ఆపలేదని గత ప్రభుత్వాన్ని ప్రజలు ఘోరంగా ఓడించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్రైవేటీ-కరణ కానివ్వమని గట్టిగా హామీ ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నేడు పూర్తిగా కేంద్ర బిజెపి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ-కరణను సమర్థిస్తున్నదని మండిపడ్డారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 34 విభాగాలుగా చేసి ఆపరేషన్, మెయిం-టె-నెన్స్ మొత్తం పనులను కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆగష్టు 16న ఆశక్తి గలవారు సెప్టెంబరు 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని బిడ్‌లు ప్రకటించారని తెలిపారు. దీని వలన పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లతో సహా మొత్తం పనులన్నీ కొత్త కాంట్రాక్టర్లకు అప్పగిస్తారని తెలిపారు. స్థానికులుగా ఉన్నవాందరూ పూర్తిగా పనులు కోల్పోతారని, గాజువాక ప్రాంతం ఎడారిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ సాయంతో కేంద్ర ప్రభుత్వం 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్షంగా తొలగించారు. రెండు దఫాలు వి.ఆర్.ఎస్ పేరుతో అత్యంత నైపుణ్యం కలిగిన ఆఫీసర్లు, కార్మికులను బయటకు గెంటివేస్తున్నారని ఆగ్రహించారు. గత ప్రభుత్వ కాలంలో కొత్తవారిని తీసుకోవాలని పోరాడామని, గత ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపలేక పోయిందని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం వున్న కార్మికులనే వేలాది మందిని తొలగించి ప్రైవేట్‌వారికి అప్పగించడానికి పూనుకుంటు-న్నదని పేర్కొన్నారు. కార్మికులపై పూర్తిగా నిర్బంధం ప్రయోగించడానికి యాజమాన్యానికి అవకాశం కల్పించిందని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని వెల్లడించారు. విశాఖ స్టీల్‌లో తల తిప్ప కుండా ఉండేవిధంగా ఎమర్జన్సీని సాగిస్తున్నదని, నిరాహారదీక్షా శిభిరాన్ని కూల్చివేసారని, నిరాహారదీక్షలకు అనుమతించడం లేదని మండిపడ్డారు. కార్మికులను భయపెట్టి ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. ఇప్పటివరకు బిజెపి చేసిన తప్పుడు వాదనలను టిడిపి నాయకులు భుజానవేసుకొని అదే వాదనలు చేస్తున్నారని తెలిపారు.వాస్తవాలు కప్పిపుచ్చి బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇప్పుడున్న 300 మంది స్థానిక కాంట్రాక్టర్లను తొలగించి బయట వారిని రప్పించి ఆర్సీలార్ మిట్టల్‌కు అప్పగించడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. పల్లా శ్రీనివాస్ పదే పదే విశాఖ స్టీల్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్లపై తీవ్రంగా విరుచుకుపడ్డారని, 2వేల మంది పనిచేయని ట్రేడ్ యూనియన్ నాయకులున్నారని ఆరోపించారని మండిపడ్డారు. పనిచేయని కార్మికులు ఎవరున్నారో చూపించాలని సవాల్ చేశారు.కొంతమంది టియు నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాలు అమ్ముకున్నారని పదే పదే ప్రకటిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, ఎసిబి అన్ని సంస్థలతో వెంటనే విచారణ జరిపించాలని సవాలు విసిరారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్లు, కార్మికులు శ్రమతోనే స్టీల్ ఉత్పత్తి అవుతున్నదని, ప్రతి సంవత్సరం 50లక్షల టన్నులు ప్రాణాలను ఫణంగా పెట్టి కార్మికులు ఉత్పత్తి చేస్తున్నారని వెల్లడించారు. ఉత్పత్తి చేసే వారిపై హేళన చేయడం, కఠినంగా ఉంటామని హెచ్చరికలు చేయడానికి వీరికి ఏమి అధికారం ఉందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పటికీ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు, ఆఫీసర్లు కలిసి పోరాటాలు చేస్తున్నామని, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి ఆధ్వర్యంలో ఈ పోరాటం సాగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ను ప్రవేట్ చేయాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు సమకూర్చడం లేదని వెల్లడించారు. విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్ 30సంవత్సరాల నుండి ఉత్పత్తి చేస్తున్నా సొంతగనులు ఇవ్వకుండా ఆర్సీలార్ మిట్టల్‌కు సొంతగనులు ఇవ్వాలని టిడిపి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహించారు. టాటా, జిందాల్ స్టీల్‌ఎ÷-లాంట్‌లు కూడా చేసిన ఒప్పందాలు విఫలమయ్యాయని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆర్సీలార్ మిట్టల్‌ను రంగంలోకి దించుతున్నారని ఆగ్రహించారు.

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**- సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు**

**- విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన**



**న్యూఢిల్లీ,ఆగస్ట్20( వెలుతురు):**

జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఖమ్మం,ఆగస్ట్20( వెలుతురు):**

వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు రెవెన్యూలో నర్సింహాపురంలో నీట మునిగిన పత్తి చేలను ఆయన రైతులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ మండలంలో వర్షాల కారణంగా నల్లరేగడి నేలలు ఊట పెట్టి నీరు నిలిచాయన్నారు. రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న, పత్తి , మిరప పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పంటల బీమా లేకపోవడంతో ఒక్కో ఎకరానికి రూ.50 వేలు రైతులు నష్టపోయారని అన్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com